Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 341 పేజీలు 8 వెల : 5 శనివారం 17 మే 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే..

# అదే చివరి రోజు

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పాం

విజయవాడ తిరంగా ర్యాలీలో సిఎం చంద్రబాబు

పాక్ తీరుతో భారత్ ప్రశాంతంగా ఉండలేకపోతోంది: పవన్

2లో..

సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం.



2లో..

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



2లో..

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే

## పాక్ పరిస్థితే ఎపికి దాపురిస్తోంది

ఏడాదిగా ప్రభుత్వ హనీమూన్ ముగిసింది

మాజీమంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగర్: ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా.. పాకిస్తాన్ అయిపోతుంది అంటూ మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.. సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యిందని ప్రశ్నించారు.. ఇక, వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ఫైర్ అయ్యారు.. ఏడాదిగా ప్రభుత్వం హనిమూన్ చేసింది.. ఇచ్చిన ఒక మాట కూడ నిలబెట్టు-కోలేదు.. సూపర్ సిక్స్ ఏం అయ్యిందని నిలదీశారు.. అయితే, ప్రతి పక్షంగా ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తెస్తాం అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోవడానికి మీరు ఎవరు? 40 శాతం ప్రజలు మాకు ఓటు వేశారన్నారు.. మరోవైపు.. ఎక్కడ చూసిన అవినీతి కనిపిస్తుంది.. రైతుల సమస్యల పట్ల వైసీపీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది.. జగన్ కూడా రైతులు దగ్గరకు వస్తారు.. ఆక్వా ,పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. జూన్‌లోపు మండల స్థాయి, జులై లోపు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకు న్నాం.. జూన్ 1 నుంచి 50 రోజులు లోపు ఐదు జిల్లా పార్టీ సమావేశాలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకు న్నాం అన్నారు బొత్స.. ఇక, సీజ్ ద షిప్ అన్నారు.




# దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే..అదే చివరి రోజు



విజయవాడ: తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు అవుతందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతమాత కీర్తి ప్రతాపాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని చంద్రబాబునాయుడు తెలిపారు. విజయవాడలో శుక్రవారం భారీ తిరంగా ర్యాలీ జరిగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని... సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్-టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్థవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటు-ందని హెచ్చరించారు. ఇటీ-వల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టు-కున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటు-గా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు. మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీ-టైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటు-న్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

**విజయవాడ:**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్‌లు కొనసాగుతోన్నాయి. తాజాగా ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు- మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు సిట్ అధికారులు అధికారింగా ప్రకటించారు. వరుసగా మూడు రోజుల పాటు వీరిని సిట్ అధికారులు విచారించి... అనంతరం అరెస్ట్ చేశారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. వీరి పిటిషను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ అనివార్యమైంది. ఈ క్రమంలో వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు- పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు- ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు సాయంత్రం ప్రకటించింది. ఉదయం నుంచి 9గంటల పాటు- ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది. వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు 3 రోజులుగా విచారించారు. వైకాపా హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఏ 33 నిందితుడుగా ఉన్న గోవిందప్ప మంగళవారం అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు- అవుతుందని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. రెగ్యులర్ బెయిల్‌కు అ÷-లపై చేస్తే నిబంధనలు, మెరిట్స్ ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

# కల్వకుంట్ల కుటుంబలో విభేదాలు

హైదరాబాద్: కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయని, బిఆర్ఎస్‌లో ముసలం మొదలైందని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆరోపించారు. శుక్రవారం సీఎల్పీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ప్లీనరీలో హరీష్‌రావుకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఎప్పుడూ లేని విధంగా హరీష్ రావు ఇంటికి కెటిఆర్ వెళ్లి రెండు గంటలు చర్చలు జరపడం పలు అనుమానాలకు తావు ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. హరీష్ రావు ఇంట్లో జరిగిన వేడుకలకు గతంలో కెటిఆర్ కుటుంబం దూరంగా ఉందన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా హరీష్ రావుపై కెటిఆర్‌కు ఎందుకు ప్రేమ వచ్చిందని ఆయన ప్రశ్నించారు. హరీష్ రావు కొత్త పార్టీ ఏర్పాటు చేస్తొన్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుందని ఆయన ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబసభ్యుల మధ్య ఆధిపత్యపోరు జరుగుతోందని, రాజకీయ ఆధిపత్యం కోసం కొట్లాడుకుంటు-న్నారని ఆయన వెల్లడించారు. హరీష్‌రావుతో చర్చల మతలబు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సోలార్ విద్యుత్‌దే భవిష్యత్



**ఎపిలో ఉత్పత్తితో దేశమంతటికి సరఫరా**

**గుత్తిలో రెన్యూ ఎనర్జీకి శంకుస్థాపన**

**చంద్రబాబు బ్రాండ్‌తోనే ఎపికి పరిశ్రమల రాక**

**మంత్రి నారా లోకేశ్ వెల్లడి**

అనంతపురం: మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. భారతదేశానికి మొత్తం సరఫరా చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు ఉద్యమం అని పేర్కొన్నారు. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం అని, ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ప్జాజెక్ట్ రూపకల్పన చేశామని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్..సోలార్ ప్రాజెక్టుకు నారా లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఎపిలో పలు సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. రెన్యూ సంస్థ చైర్మన్, సీఈఓ సుమంత్ సిన్హా, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ .... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా ... దేశ అవసరాలకు కూడా ఉపయోగ పడనుందని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని లోకేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. ప్రస్తుతం టాటా ఎనర్జీ, టీసీఎస్ సహా అనేక సంస్థలు పెట్టు-బడులు పెడుతున్నాయని లోకేష్ వివరించారు. డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులను వచ్చే నెలలో భర్తీ చేస్తామని లోకేష్ వివరించారు.

వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. మన ఆంధ్ర రాష్ట్రం నుంచి భారతదేశానికి మొత్తం మనమే విద్యుత్ సరఫరా చేస్తాం. గడచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క రోడ్డు వేయలేదు, రోడ్డుపై ఉన్న గుంతలను కూడా పూడ్చలేదు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు.. ఉద్యమం. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం. ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ఎ÷-జాజెక్ట్ రూపకల్పన చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే మా నినాదం. అనంతపురానికి కియా మోటార్ల పరిశ్రమ తెచ్చాం. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టు-బడులు తీసుకొస్తాం. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల కాలంలో సర్వనాశనం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విక్టరీ సాధించిన తర్వాత రాష్ట్రం పురోగతి సాధించిందని అన్నారు. రాయలసీమ ప్రకాశం జిల్లాలో సోలార్ గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దుతాం. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని కూడా రాయలసీమకు తీసుకొస్తాం. ఎన్డీఏ కూటమి 11 నెలలోనే సంక్షేమ పథకాలతో పాటు- అభివృద్ధిలో ముందుకు వెళుతున్నాం. ప్రజలు ఆశీస్సులు ఉంటే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రం పునర్విభజన చేసిన తర్వాత రాజధాని ఎక్కడో తెలియదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అమరావతిగా తీర్చిదిద్దుతున్నారు. 2019 నుంచి 24 వరకు వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేశారని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

హైదరాబాద్: భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

# మంత్రివర్గ విసరణను అడ్డుకుంటున్నదే రేవంత్

**రాష్ట్రం దివాళా తీసిందన్నా...పట్టించుకోని భట్టి**

**ఇద్దరి మధ్యా తారాస్తాయిలో విభేదాలు**

**బిజెఎల్‌పి నేత ఎలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్:మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ- సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు- పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూస్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తి చాటాం

**న్యూఢిల్లీ:** ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్థిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏ పాటిది? అనే కీలక విషయాలను వెల్లడించిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు- జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటు-చేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలిజెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు- జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్ధేశంఅన్నారు.

# వందలాది మంది మావోలను హత్య చేస్తున్నారు

సిద్దిపేట):ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, ఉగ్రవాదులను అంతం చేయడం ప్రపంచశాంతికి శుభ పరిణామం అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. నక్సలైట్లు శాంతి చర్చలకు సిద్ధమన్న చర్చించకుండా కక్ష ధోరణి వైఖరితో కేంద్ర ప్రభుత్వం, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో సీపీఐ మండల మహాసభలు జరుగు తున్నాయి. ఈ వేడుకలకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే వందల మంది మావోయిస్టులను చంపడం రాజ్యాంగ విరుద్ధం.. అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.. వామపక్ష పార్టీలన్నీ ఖగర్ ఆపరేషన్ ను తీవ్రంగా ఖండిస్తున్నాయి.. నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి అని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే, కొత్త ఆసుపత్రి నిర్మాణం పేరుతో ఇప్పుడు కొనసాగుతున్న హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రి భవనాన్ని కూల్చివేయద్దు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత వరప్రదాయాన్ని గౌరవెల్లి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ కాలంలో కేసీఆర్ పూర్తి చేయలేదు అని ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా రెండేళ్లు గడుస్తున్నప్పటికీ 437 కోట్ల రూపాయలు తీసుకువచ్చాను అంటు-న్నాడు కానీ ప్రాజెక్టు పనులు మాత్రం పూర్తి కావడం లేదని విమర్శలు గుప్పించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్ తో సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# కుటుంబ బంధాలకు విలువేదీ?

విజయవాడ: ఏ వ్యక్తికైనా బలం... బలగం... తన కుటుంబం. కుటుంబం అంటే పెద్ద బలగం అని, స్నేహితులు, బంధువుల సమూహం అని అర్థం. ఇటీవల వచ్చిన బలగం సినిమా... కుటుంబ ప్రాధాన్యతని, కుటుంబంలోని వ్యక్తులంతా కలిసివుంటే...అదే బలగం అని చెప్పింది. మనం ఎంతగా కుటుంబానికి కట్టుబడి ఉంటున్నామో ఆలోచించాలి. ఒకరోజు గడిచిపోయింది. ఎక్కడా బంధాలపై పెద్దగా భావనకానరావడం లేదు. కేవలం పండగల సందర్భంలో హడావిడి చేస్తున్నాం. దీనిని అధిగించేందుకు గ్రామాల్లో పునాఇ ఉండాలి. అప్పుడే మన సంసారాలు బాగుడతాయి. నా ఇంటి పేరు ప్రపంచం/ ప్రజలే నా కుటుంబం/ వెదజల్లుతా దిగ్దిగంతం/ అభ్యుదయ సుగంధం అప్పుడు నా జీవితమే ఒక ప్రబంధం' అంటారు సినారె. సంతోషం, బాధ, దుఃఖం, ప్రేమ, అనుబంధాలు, కలహాలు, ఆత్మీయతలు ఇవన్నీ ఒకేచోట కలిసుండేదే కుటుంబం. భిన్న రకాల మనస్తత్వాలు, అభిప్రాయాలున్న వ్యక్తులను ఒకేచోట అనుబంధంగా మర్చేస్తుంది కుటుంబం. మన భారతీయ కుటుంబం.. అంతులేని శక్తికి, బలానికి సూచికగా నిలుస్తోంది. పిల్లల ఆనందాన్ని తమ సంతోషంగా భావించే తల్లిదండ్రులు, కన్నవారి కలలను సైతం నెరవేర్చాలనే తపన పిల్లలది. ఇలా ఎల్లప్పుడూ ప్రేమ ఆత్మీయతలతో కలిసుండేది ఫ్యామిలీ. ఇక మన భారతీయ సంప్రదాయంలో ఉమ్మడి కుటుంబాలు ప్రత్యేకం. మే 15అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం. మరి ఈరోజును ఎందుకు జరుపుకుంటారు.. 1983లో ఐక్యరాజ్య సమితి చూపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుటుంబాల వైపు మళ్లింది. ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, సోషల్ డెవలప్ మెంట్ కమిషన్ అప్పటి సెక్యూరిటీ జనరల్ కుటుంబాల సమస్యలు, వారి అవసరాల గురించి మరింత అవగాహన పెంచుకోవాలను కుంది. మే 29, 1985న ఆమోదించిన తీర్మానంలో కౌన్సిల్ సిఫారసు పై జనరల్ అసెంబ్లీ అభివృద్ధి పక్రియలో కుటుంబాలు అనే అంశాన్ని కూడా చేర్చారు. డిసెంబర్ 1989లో ప్రతి సంవత్సరం మే 15న జరుపుకునే అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని ప్రకటించింది. ఉమ్మడి కుటుంబాల్లో వలె కలిసి మెలిసి ఉండే మనసు కానీ, మనుషులు కానీ లేకుండా పోయారు. పెండ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకొని జంటలుగా ఉండి కూడా మొబైల్ ఫోన్ పట్టుకొని ఒంటరైపోతున్నారు. సలహాలిచ్చే పెద్దవారు లేక, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు రాక, బాధలను పంచుకునే బంధువులు లేక ఒంటరిగా మారుతున్నారు. చిన్న సమస్యలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక్కడే ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం తెలిసి వస్తున్నది. కుటుంబ వ్యవస్థతో మన సంస్కృతిని పిల్లలకు అందజేయడం, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం చేయాలి. ఇదే మానవీయ సమాజ ఉన్నతికి మూలం...అందుకు ప్రతి ఒక్కరూప్రతిన పూనాలి.

# అంతర్జాతీయ యోగా డే

**నెలరోజుల పాటు యోగా మంతి**

**మే 21నుంచి జూన్ 21 వరకు కార్యక్రమాలు**

**జూన్ 21న యోగడేకు ప్రధాని రాక**

**అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**

అమరావతి: రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశర చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు- వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు. ప్రతి గ్రామంలో యోగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సృష్టించేలా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగాడేకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. యోగా డే అనంతరం కూడా ఏపీలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సూచించారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగాడే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు

# సనాతన ధర్మం సంస్కృతిని విశ్వవ్యాప్తం చేశారు - శ్రీ కె.ఎస్.ఎ. శేష శైలేంద్ర, ఐఆర్ఎస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మే 16.**





సనాతన ధర్మం సంస్కృతిని పామరులకు తెలియజేసేందుకు తాళ్లపాక అన్నమాచార్యుల వారిని భగవంతుడు తన అంశగా పుట్టించారని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కంట్యాక్స్ శ్రీ కె.ఎస్.ఎ. శేష శైలేంద్ర తెలిపారు. శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 617వ జయంతి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం అన్నమాచార్య కళామందిరంలో ఆయన అన్నమాచార్య సంకీర్తనలు - నవవిధ భక్తిమార్గాలు అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ జీవితంలో ఎన్ని విధాలైన పార్శ్వాలు, కార్యకర్మలు, అనుభూతులు ఎదురౌతాయే వాటినన్నింటిని కీర్తనలు ద్వారా ఈ సమాజానికి అన్నమాచార్యులు అందించారన్నారు. నవరసాలనే కాకుండా నవ భక్తి మార్గాలను చూపారన్నారు. శ్రవణం, కీర్తనం, అర్చన, స్మరణ, వందనం, పాద సేమనం, ఆత్మ నివేదన, సఖ్యం, ధాస్యం ద్వారా భక్తిని, ధర్మాన్ని ఏ విధంగా అనుసరించాలో పాటించి చూపారని ఆయన తెలిపారు. అంతకుముందు ప్రసిద్ధ సాహితీవేత్త శ్రీ గౌరిపెద్ది వేంకట శంకర భగవాన్, అన్నమయ్య కీర్తనలు - భగవద్గీత సందేశం అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత సర్వ ధర్మ సారానికి ప్రతీకయని అభివర్ణించారు. "ఇదం గీతా శాస్త్రం సమస్త వేదార్థసార సంగ్రహ భూతమని " ఆదిశంకరుల వారు వ్యాఖ్యానించడమేకాక సమగ్ర భాష్యంతో పాటు గూఢార్థమును ప్రపంచానికి అన్నమయ్య అందించారన్నారు. అన్నమయ్య తన కీర్తనలలో భగవద్గీత సారాన్ని కూడా ఆలపించారని, అన్నమయ్య ఒక వ్యక్తిత్వ వికాస నిపుణుడు కూడా అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన శ్రీ పొన్నా కృష్ణమూర్తి అన్నమయ్య సంకీర్తనలలో సామాజిక చైతన్యం - ముక్తి మార్గం అనే అంశంపై మాట్లాడుతూ, లోకంలో జరిగే అతి సామాన్యమైన పొరపాట్లను క్షమించమని భగవంతుని ప్రార్థించే విధానం, చిల్లర వేశాలు వేయనివారెవరు, శరణాగతి అని స్వామి వారి అనుగ్రహణ పొందడం అన్నమయ్య కీర్తనలలో కనిపిస్తుందన్నారు. అంతకుముందు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలు అంధుల కోసం బ్రైయిలీ లిపిలో 956 కీర్తనలతో రూపొందించిన పుస్తకాన్ని శ్రీ కె. ఎస్.ఎ. శేష శైలేంద్ర ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని అన్నమాచార్య ప్రాజెక్ట్ లో తంబుర ఆర్టిస్ట్ డా. బాగేపల్లి ఈశ్వరి రూపొందించారు. సాయంత్రం అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత గాయకులు శ్రీ బి. రఘునాథ్ బృందం సంగీత సభ, తిరుపతికి చెందిన శ్రీమతి వి. ప్రమీల బృందంచే హరికథ జరుగనుంది.



# శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం

**తిరుమల , ఉత్తేజిత ప్రతినిధి, మే 16.**

శ్రీవేంకటేశ్వర స్వామివారికి శుక్రవారం ఉదయం భారీ బంగారు కానుక విరాళంగా అందింది. కలకత్తాకు చెందిన శ్రీ సంజీవ్ గోయెంకా రూ.3.63కోట్లు విలువైన 5.267 కేజీల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు. ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జి శ్రీ గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి Dr బాలకృష్ణ నాయక్ గారు జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ SV మెడికల్ కాలేజీ నుండి స్విమ్స్ సర్కిల్ వరకు జరిగింది.అనంతరం డెంగ్యూ పై ప్రతిజ్ఞ చేయించారు.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మే 16.**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 59 డెంగ్యూ కేసులు జిల్లాలో నమోదు అయ్యాయి అన్నారు.

డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారి గా 2010 మే 16 నుంచి జాతీయ డెంగ్యూ దినోత్సవంను ప్రారంభించారని వర్షాకాలం ముందు మరియు వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరగడం వల్ల ప్రభుత్వం చర్య తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంకోసం ఈ డెంగ్యూ దినం ను ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలియజేసారు. ఈ వ్యాధి వ్యాప్తి చెందే కాలం ప్రారంభమయ్యే ముందు ప్రజలకు అవగాహన కల్పించాలనేది దీని ముఖ్య ఉద్దేశ్యం. జూన్ మరియు సెప్టెంబర్ మధ్య డెంగ్యూ కేసులు తరచుగా పెరుగుతాయి కాబట్టి మే నెలను ఎంపిక చేశారు. స్థానిక మునిసిపాలిటీలు, పాఠశాలలు, ఆరోగ్య కార్యకర్తలు మరియు కమ్యూనిటీ సమూహాలు జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి చేతులు కలుపుతున్నాయన్నారు. డెంగ్యూ జ్వరం అనేది డెంగ్యూ సోకిన ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్ ఇది సాధారణంగా అధిక జ్వరం, కీళ్ల నొప్పులు, తలనొప్పి మరియు చర్మపు దద్దుర్లు కలిగిస్తుంది. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, డెంగ్యూ అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది మరియు ప్రాణాంతకం కావచ్చు అని తెలియజేసారు. అత్యంత ప్రమాదకరమైన భాగం డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, ఇది షాక్ మరియు మరణానికి దారితీస్తుంది. పిల్లలు, వృద్ధులు మరియు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు ఎక్కువ ప్రమాదంలో పడతారు. డెంగ్యూను నివారించడానికి ఉత్తమ మార్గం దోమలు పెరగడం నివరించాలన్నారు. ఈ ఏడిస్ దోమలు ఎక్కువగా కూలర్లు, పూల కుండీలు, బకెట్లు మరియు మంచి నీటి ట్యాంకుల వంటి శుభ్రమైన, నిలిచిపోయిన నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. ఈ దోమలు సాధారణంగా పగటిపూట కుడతాయి. ఎవరికైనా డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే, వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అని తెలియజేసారు. డెంగీ వ్యాధి నివారణకు ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవి,మంచి నీటి ట్యాంకులనువారానికి ఒకసారి శుభ్రపరచి ఎండిన తరువాత నీటిని నింపుకోవడం చేయాలన్నారు. దోమల బారిన పడిన ప్రాంతాల్లో పురుగుమందులను పిచికారీ చేయడంవ్యాప్తి చెందుతున్న కాలంలో జ్వర క్లినిక్‌లను ఏర్పాటు చేయడం. సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంఈ కార్యక్రమలో జిల్లా %DLATO DR% శ్రీనివాసులు రెడ్డి గారు, జిల్లా మలేరియా అధికారి %Dr G. K% రూప్ కుమార్ గారు, %DPMO% శ్రీనివాసులు గారు, %DY DMHO DR% మురళి కృష్ణ గారు, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబునె హు రెడ్డి హెచ్ యి ఓ, ఇతర అధికారులు సబ్ యూనిట్ అధికారులు, మలేరియా ఆఫీస్ సిబ్బంది,%ANM% లు మరియు ఆశాలు, పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సి.బెళగల్ ఉత్తేజిత మే 16**

సి. బెళగల్ మండలంలోని స్థానిక ఆదర్శకళాశాలలో 2025-26 ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఇంటర్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, ఓసి, బీసీ మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 200 రూపాయలు, ఎస్సీ మరియు ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయల రుసుము చెల్లించి ఆన్లైన్ నందు ఏపీఎంఎస్. ఏపీసిఎఫ్ఎస్-ఎస్ వెబ్సైట్ నందు 22.05.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సి.బెళగల్ ఆదర్శ కళాశాల నందు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సీఈసీ గ్రూపులు కలవనిప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పహాల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం ఆపరేషన్ సింధూర... గిత్త

**తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పగిడ్యాలలో భారీ జాతీయ జెండా ప్రదర్శన**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 16 -**





: పహాల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే క్రమంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర ద్వారా బుద్ధి చెప్పిందని భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామంలోని బస్ స్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావ%శీ%గా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ కార్యక్రమం కూటమి ప్రభుత్వ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు భారత ప్రధాన మోడీ సరైన గుణపాఠం చెప్పారన్నారు. పాకిస్తాన్ మూకలను ప్రారదోలే సత్తా మోడీకే ఉందన్నారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర ర్యాలీ చేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, బిజెపి నాయకుడు చాలా దామోదర్ రెడ్డి, ఎంపీడీవో సుమిత్రమ్మ, పుల్యాల వాసు రెడ్డి ,దామోదర్ రెడ్డి, లోకానంద రెడ్డి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# అకాల వర్షాలతో కుదేలు !



ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్ధం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. ఓ వైపు మబ్బులు కమ్ముకొస్తున్న వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక జిల్లాల్లో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10-రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు

చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఇకపోతే గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 27ననే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్టాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను తాకాయి. ఇప్పటికే వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది.

వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి.

# ప్రజా సమస్య వేదికకు ఫిర్యాదుల వెల్లువ..!

**బాధితుల నుంచి24 ఫిర్యాదుల స్వీకరణ**

**ప్రజా వేదికకు హాజరైన ఎమ్మెల్యే గిత్త**

**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి మే 16 -:**







మండల కేంద్రమైన పగిడ్యాల లోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై బాధితుల నుంచి 24 ఫిర్యాదులు ప్రభుత్వ శాఖల అధికారులు ,ఎమ్మెల్యే స్వీకరించారు. ముందుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు ఎంపీడీవో సుమిత్రమ్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఎమ్మెల్యే స్వయంగా ఒకవైపు ప్రజల సమస్యలు వింటూ మరోవైపు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవడంతో పాటు పూర్తి చేయాలని అధికారులకు. సూచించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వరి, పంచాయతీరాజ్ డీఈ ధనిబాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌తో దూరంగా తాలిబన్ ప్రభుత్వం


**న్యూఢిల్లీ:** భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఈక్రమంలో తాజాగా అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూదిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండించడం హర్షణీయం. భారత్-అఫ్గానిస్థాన్ మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపామని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.
ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?
ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..



పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?












చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.
చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?
టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.
యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.
కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.
పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.
కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.
వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు.
అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.
అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది.
అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.
సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది.
అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.
గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది.
పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.
ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.
ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..
గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.
చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.
జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.
జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.
డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!



మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..
అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.
ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్ల మేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బం దులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రో ల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రో ల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళ నాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలను కునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.

ఉత్తేజిత దినపత్రిక



## నేషనల్ హైవేను ఆనుకుని ఉన్న ఇంట్లో అలాంటి పనా..

కర్నూలు: జిల్లాలో క్షుద్రపూజల కలకలం రేగింది. కర్నూలులోని చెరుకులపాడు క్రాస్ రోడ్డులో ఓ ఇంట్లో క్షుద్రపూజలు, చేతబడులు జరుగుతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే దీనిపై పోలీసుల నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. మరోవైపు గత నెలలో బాపట్ల జిల్లాలోనూ క్షుద్రపూజలు కలకలం రేపిన సంగతి తెలిసిందే.

కర్నూలు పట్టణంలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. కర్నూలు బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఉన్న చెరుకులపాడు క్రాస్ రోడ్డులో ఓ ఇంట్లో క్షుద్రపూజలు జరిగినట్లు ఆ ప్రాంతంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ ఇంట్లో క్షుద్ర పూజలు చేశారంటూ వీడియోలు, ఫోటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో స్థానికులు భయపడిపోతున్నారు. కర్నూలుకు చెందిన ఓ వ్యక్తి చెప్పిన ప్రకారం.. ఓ ఇంటిని అద్దెకు తీసుకుని కొంతమంది అందులో చేతబడులు చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అప్పు ఎగ్గొట్టేందుకు ఆ వ్యక్తి ఇలా చేయిస్తున్నాడంటూ ఆ ప్రాంతంలో ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఈ ఇంట్లోనే కొంతమంది గతంలో గుప్త నిధుల కోసం పూజలు చేశారంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై



పోలీసులు నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.


మరోవైపు బాపట్ల జిల్లా మార్టూరులోనూ గత ఏప్రిల్ నెలలో క్షుద్ర పూజల ఆనవాళ్లు స్థానికంగా కలకలం రేపాయి. నేతాజీ కాలనీ సమీపంలో క్షుద్రపూజల గుర్తులు గమనించిన స్థానికులు మీడియాకు సమాచారం అందించారు. ఘటనాస్థలిలో కుంకుమ చల్లి దానిపై జాకెట్ ముక్క ఉంచి.. ముగ్గు వేసి అందులో నిమ్మకాయలు, సమీపంలో మల్లెపూలు ఉంచి పూజలు చేశారు. దానికి పక్కనే నల్లకోడి పిల్లను కాల్చినట్లు ఎముకలు, ఈకలు కనిపించడంతో స్థానికులు భయపడిపోయారు. గతంలోనూ ఈ ప్రాంతంలో క్షుద్రపూజలు జరిగిన ఘటనలు ఉండటంతో మరింత భయపడిపోయారు. ఇలాంటివి జరగకుండా గస్తీ పెంచాలని పోలీసులను కోరారు.

మరోవైపు క్షుద్రపూజలు, చేతబడులు లాంటివి లేవని సైన్స్ నిపుణులు, జనవిజ్ఞాన వేదిక వంటి సంస్థలు ప్రచారం చేస్తున్నా కూడా మనిషి ఆలోచనలో మార్పు రావడం లేదు. క్షుద్రపూజలు, మూఢ నమ్మకాల జాడ్యం వదలడం లేదు. ప్రపంచమంతా ఓ వైపు సాంకేతికత వైపు పరుగులు తీస్తుంటే అభివృద్ధి చెందుతున్న భారతదేశంలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఇలాంటి దురాచారాలు కొనసాగుతూ ఉండటం కలవరపెడుతోంది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే ఇలాంటివి జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రేషన్ కార్డుకు దరఖాస్తు చేస్తున్నారా..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మే 8 నుంచి రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. రేషన్ కార్డు కావాల్సిన వారు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించి, తగిన వివరాలు అందించి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మే 15 నుంచి మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా రేషన్ కార్డు సేవలు అందిస్తామని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. మరోవైపు రేషన్ కార్డులకు సంబంధించి తాజాగా మరో అప్‌డేట్ అందుతోంది. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుతో పాటుగా ఇప్పటికే కార్డు ఉన్నవారికి స్ప్లిటింగ్‌కు కూడా అవకాశం కల్పిస్తున్నారు.

కొత్తగా పెళ్లైన జంటలు, లేదా ఇప్పటికే ఒక కుటుంబంలో ఉంటూ వేరు కాపురం వెళ్లిన వారు.. తమ కార్డులను విభజించుకోవాలనుకుంటారు. అలాంటి వారి కోసం స్ప్లిటింగ్ అవకాశం కల్పిస్తున్నారు. అయితే ఇలాంటి సేవ పొందడం కోసం గతంలో వివాహ ధ్రువీకరణ పత్రం అడిగేవారు. అయితే ఇప్పుడు మ్యారేజీ సర్టిఫికేట్ అవసరం లేదని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నాదెండ్ల మనోహర్ ట్వీట్ చేశారు. అలాగే స్వచ్ఛందంగా రేషన్ కార్డు వదులుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. వీటితో పాటుగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లిన వారి కోసం డిలీషన్ కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు.




మరోవైపు వివాహం కాకుండా 50ఏళ్లు దాటి ఒంటరిగా జీవిస్తున్న వారికి కూడా ఈసారి రేషన్ కార్డులు అందివ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఆశ్రమాల్లో ఉంటున్నవారికి కూడా రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. ఇక దేశంలోనే తొలిసారిగా లింగమార్పిడి చేయించుకున్న వాళ్లకు సైతం ఏపీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయనుంది. వీటితోపాటుగా రాష్ట్రంలోని ఇబ్బందుల్లో ఉన్న కళాకారులు, అంతరించి పోతున్న కళలకు ప్రాణం పోస్తున్న వారికి అంత్యోదయ అన్నయోజన కార్డులు అందించనున్నారు. ఈ కార్డు కింద ప్రతినెలా 35 కేజీల బియ్యం అందిస్తారు. ఏలూరు, అల్లూరి జిల్లాల్లోని కొండప్రాంతాల్లో ఉండే 12 కులాల గిరిజనులు, చెంచులకు కూడా అంత్యోదయ అన్నయోజన కార్డులు అందించనుంది ఏపీ ప్రభుత్వం. రేషన్ కార్డులు కావాల్సిన వారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే కాకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వీలు కల్పిస్తోంది.

# సొంత జిల్లాలో వైసీపీకి ముఖ్య నేత రాజీనామా..

వైఎస్సార్‌సీపీకి వైఎస్ జగన్ సొంత గడ్డపైనే షాక్ తగిలింది. మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ చంద్ర రాజీనామాతో రాజకీయ దుమారం రేగింది. జగన్‌తో మాట్లాడే ప్రయత్నాలు విఫలం కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మడకశిర మున్సిపల్ ఛైర్మన్ పదవి టీడీపీకి దక్కడం, సామర్లకోటలో అవిశ్వాసం బెడద వైసీపీని కలవరపెడుతోంది. అసలేం జరుగుతోంది ఈ పరిణామాలు వైఎస్సార్‌సీపీకి ఎలాంటి సంకేతాలు ఇస్తున్నాయి?

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సొంత జిల్లాలో ఎదురు దెబ్బ తగిలింది. మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ చంద్ర వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు లేఖను అధినేత వైఎస్ జగన్‌తో పాటుగా జిల్లాలో నేతలకు పంపారు. పార్టీ అధినేత జగన్‌తో మాట్లాడించాలని గత మూడునెలలుగా మాజీ ఎమ్మెల్యేను కోరుతున్నా పట్టించుకోవడం లేదని చంద్ర ఆరోపిస్తున్నారు. త్వరలోనే అనుచరులతో సమావేశమై.. వారి అభిప్రాయం తీసుకున్న తర్వాత భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటాను అంటున్నారు. చంద్ర టీడీపీ లేదా జనసేన పార్టీలో చేరే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. చంద్ర కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటున్నారు.. ఇవాళ పార్టీకి రాజీనామా చేశారు. వైఎస్ జగన్ సొంత జిల్లాలో వైసీపీ నేత రాజీనామా చేయడం ఆసక్తికరంగా మారింది. చంద్రకు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి శెట్టిపల్లి రఘురామిరెడ్డి మధ్య విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు శ్రీసత్యసాయిజిల్లా మడకశిర మున్సిపల్ ఛైర్మన్ పదవి టీడీపీ ఖాతాలోకి చేరింది. మడకశిర నగర పంచాయతీలో 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. గతంలో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 15, టీడీపీ 5 స్థానాలను గెలుచుకున్నాయి. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా కౌన్సిలర్ లక్ష్మీనరసమ్మ ఉన్నారు.. ఇటీవల ఏడుగురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఇప్పటికే టీడీపీకి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లతో కలిపి మొత్తం 12 మంది మద్దతుగా ఉన్నారు. వీరితోపాటు మరొకరు మద్దతు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే ఓటు కూడా ఉండటంతో మొత్తం 14 మంది టీడీపీ ఓటేశారు.

ఇదిలా ఉంటే.. కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపల్ ఛైర్‌పర్సన్ అరుణపై కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఎన్నికైన ఛైర్‌పర్సన్‌ను తొలగించేందుకు ఆ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. అవిశ్వాసం కోరుతూ కౌన్సిలర్లు సంతకాలతో కూడిన లేఖ కలెక్టరుకు అందజేశారు. అవిశ్వాస సమావేశానికి ప్రత్యేకాధికారిగా కాకినాడ ఆర్డీవో మల్లిబాబును కలెక్టర్ నియమించారు. అయితే పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దవులూరి తనపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల ఛైర్‌పర్సన్ అరుణ ఆరోపించారు. సొంత పార్టీ వాళ్లే కౌన్సిలర్లను ఇంట్లో కూర్చో బెట్టుకుని.. అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రోటోకాల్ ప్రకారం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటే టీడీపీ ముద్ర వేస్తున్నారన్నారు అరుణ. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, ఎంపీపీ పదవులకు ఉప ఎన్నిక



జరిగింది. కార్పొరేషన్లు చాలా వరకు కూటమి ఖాతాలోకి చేరాయి. వీటిలో విశాఖపట్నం, గుంటూరు కార్పొరేషన్లు ఉన్నాయి.. మరికొన్ని మున్సిపాలిటీలు కూడా టీడీపీ , జనసేన పార్టీలకు దక్కాయి.

## తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్..

**దర్శనం టికెట్లు, గదులు, ఆర్జిత సేవలు బుక్ చేస్కోండి**

తిరుమల: శ్రీవారి దర్శనం కోసం ఎదురుచూస్తున్న భక్తులకు టీటీడీ ఆగస్టు నెలకు సంబంధించిన దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, వసతి గదుల ఆన్‌లైన్ కోటాను విడుదల చేయనుంది. సుప్రభాతం, తోమాల వంటి ఆర్జిత సేవల టికెట్ల కోటా మే 19న విడుదల కానుండగా,



ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు మే 24న అందుబాటులో ఉంటాయి. వయోవృద్ధులు, దివ్యాంగులకు ఉచిత దర్శనం టోకెన్లు మే 23న విడుదల చేస్తారు. తిరుమల శ్రీవారిని దర్శించుకో వాలనుకునే భక్తులకు టీటీడీ ప్రతి నెలా ఆన్‌లైన్ కోటాలో దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, వసతి గదుల్ని విడుదల చేస్తోంది. ప్రతి నెలా ఒక షెడ్యూల్‌ను ఫిక్స్ చేసింది టీటీడీ.. ఒకవేళ ఈ షెడ్యూల్ మధ్యలో సెలవు దినాలు ఉంటే కనుక ఆ మరుసటి రోజు ఆ కోటాను విడుదల చేస్తారని టీటీడీ గతంలోనే తెలిపింది. ఈ మేరకు టీటీడీ ఆగస్టు నెలకు సంబంధించి దర్శన టికెట్లు, ఆర్జితసేవలు, వసతి గదుల ఆన్‌లైన్ కోటా విడుదలకు షెడ్యూల్ ఇలా ఉంటుంది.. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఆగస్టు నెల కోటాను మే 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం మే 19 ఉదయం 10 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు మే 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి ఆర్జిత సేవా టికెట్లు మంజూరవుతాయి.

తిరుమల శ్రీవారి కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల ఆగస్టు నెల కోటాను ఈ నెల 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అలాగే తిరుమల శ్రీవారి వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మే 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల శ్రీవారి శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల ఆన్ లైన్ కోటాను మే 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. తిరుమల శ్రీవారిని వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు దర్శించుకునేందుకు వీలుగా ఆగస్టు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మే 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో జూలై నెల గదుల కోటాను మే 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

## 22 వంటకాలతో మెనూ వైరల్




మహానాడు: తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో మే 27 నుంచి 29 వరకు మహానాడు నిర్వహణకు సిద్ధమవుతోంది. దివంగత నేత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. 2024 ఎన్నికల విజయానంతరం కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మినీ మహానాడు భోజనాల మెనూ వైరల్ అవుతోంది. 22 రకాల వంటకాలతో జర్మనీ విభాగం ఈ విందు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మహానాడులో టీడీపీ విధానాలు, ప్రభుత్వం పాలనపై చర్చించనున్నారు.

తెలుగు తమ్ముళ్ల పసుపు పండుగకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్లు చుర్గుగ్గా సాగుతున్నాయి. మే 27 నుంచి 29 వరకూ మూడు రోజులపాటు కడపలో మహానాడు కార్యక్రమం జరగనుంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారక రామారావు పుట్టినరోజును పురస్కరించుకుని టీడీపీ మహానాడు కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటుంది. అయితే 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరం ఈసారి కడప జిల్లాలో మహానాడు నిర్వహించాలని టీడీపీ అధిష్టానం నిర్ణయించింది. మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు అందరూ హాజరవుతారు. దీంతో పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరుగుతూ ఉంటుంది.

కడప జిల్లాలో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలో నిర్వహించనున్నారు. ఇప్పటికే అక్కడ మహానాడు ప్రాంగణంతో పాటుగా భోజన ఏర్పాట్ల కోసం అలాగే వాహనాల పార్కింగ్‌కు స్థలాలను ఎంపిక చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు హాజరయ్యే కార్యకర్తలు, నేతలకు వివిధ రకాల వంటకాలతో భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నారు. మహానాడు జరిగే సందర్భంలో ఆ సమావేశాల్లో జరిగే తీర్మానాలపై ఎంత చర్చ జరుగుతుందో.. మహానాడులో ఏర్పాటు చేసే భోజనాలపైనా అంతే చర్చ జరుగుతుందనడంలో అతిశయోక్తి లేదు. మహానాడుతో పాటుగా మినీ మహానాడులను కూడా నిర్వహిస్తూ ఉంటారు.

ఈ క్రమంలోనే మినీ మహానాడు భోజనాల మెనూ గురించి కూడా సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది.

తెలుగుదేశం పార్టీ జర్మనీ విభాగం మినీ మహానాడు భోజనాల మెనూ అంటూ ఓ లిస్టు నెట్టింట చక్కర్లు కొడుతోంది. వైరల్ అవుతున్న మినీ మహానాడు భోజనాల మెనూ ప్రకారం.. అల్పాహారం కింద ఇడ్లీ, వడ, పొంగల్, చట్నీ, సాంబార్, కారంపొడి, నెయి, టీ అందిస్తారు. అలాగే మధ్యాహ్న భోజనం కింద కాజు బర్ఫీ, మిరపకాయ బజ్జీ, టమాటా రైస్, కొబ్బరి అన్నం లేదా వెజ్ పులావ్, పుల్కా లేదా చపాతీ, సొరకాయ పప్పు, చట్నీ, కారంపొడి, తెల్ల అన్నం, టొమాటో కాజు ములక్కాయ, గుత్తి వంకాయ మసాలా కర్రీలు అందిస్తారు.

ఇక నాన్ వెజ్ కర్రీలు కూడా ఉన్నాయండోయ్.. ఎగ్ మసాలా, కాజు చికెన్ కర్రీ, గోంగూర మటన్, ఉలవచారు, రసం, పెరుగు, పాన్, అప్పడాలు, ఐస్ క్రీమ్, కేక్, కూల్ డ్రింక్స్ ఇలా మొత్తం 22 రకాల ఐటమ్స్‌తో మినీ మహానాడు భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని టీడీపీ జర్మనీ విభాగం పోస్టు చేసినట్లు ఈ ఫోటో వైరల్ అవుతోంది. మినీ మహానాడులోనే ఇన్ని వెరైటీ ఐటమ్స్‌తో భోజనాలు ఉంటే.. ఇక కడపలో జరిగే మహానాడులో ఎన్ని వెరైటీ వంటకాలు ఉంటాయోనంటూ నెటిజనం కామెంట్స్ చేస్తున్నారు.

మరోవైపు మహానాడులో భాగంగా మే 29వ తేదీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

మహానాడు మొదటి రోజు టీడీపీ విధానాలు, కార్యాచరణపై చర్చ ఉంటుంది. రెండోరోజు కూటమి ప్రభుత్వం పాలనపై తీర్మానాలు ప్రవేశపెడతారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహిస్తారు.

## అన్నదాత సుఖీభవ పథకం.. ఎవరు అర్హులు?

ఆంధ్రప్రదేశ్: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించింది. చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. ఒక్కో రైతుకు ఏటా రూ. 20 వేలు అందించనున్నారు. మొత్తం 3 విడతలుగా ఈ మొత్తాన్ని రైతు ఖాతాలో జమ చేస్తారు. కేంద్రం పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ. 6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20,000 ఆర్థికసాయం అందిస్తారు.



రైతు తనకు ఎన్ని నష్టాలు వచ్చినా.. వ్యవసాయం చేయడాన్ని మాత్రం మానడు. దేశానికి అన్నం పెట్టేందుకు తన చెమటను ధారపోస్తాడు. అలాంటి అన్నదాతలకు.. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, ఎరువుల ధరలు మరింత గుదిబండగా మారుతున్నాయి. అలాంటి రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం 'అన్నదాత సుఖీభవ' గత ప్రభుత్వ (వైఎస్సార్‌సీపీ) హయాంలో 'వైఎస్సార్ రైతు భరోసా' పేరుతో ఈ పథకాన్ని అమలు చేశారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ.13,500 వారి ఖాతాల్లో జమ చేశారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీంబీజేపీంజనసేన కూటమి ఈ మొత్తాన్ని పెంచి రైతులకు ఏటా 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. అనంతరం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం అనేది ఆంధ్రప్రదేశ్ లోని రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకానికి అనుబంధంగా దీన్ని రూపొందించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే రూ.6,000లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి మొత్తం రూ.20,000లను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. మూడు దఫాల్లో ఈ మొత్తాన్ని అందజేస్తారు. సొంత భూమి కలిగిన వారికే కాకుండా కౌలుకు తీసుకొని సాగుచేస్తున్న అన్నదాతలకు (కౌలు రైతులు) కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అయితే, కౌలు రైతు ధ్రువీకరణ పత్రం (సీసీఆర్‌సీ కార్డు) కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

## చెయ్యి విరిగిందని ఆస్పత్రికి వెళితే ప్రాణాలే పోయాయి..

విశాఖపట్నం: ఒక విషాదకరమైన సంఘటన జరిగింది. బాత్‌రూంలో జారిపడి చేయి విరిగిన రేవతి అనే మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. న్యాయం కోసం వారు పోస్ట్ మార్టంకు నిరాకరించి, ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలోని కొవ్వూరుకు చెందిన రేవతికి జనార్దన్‌తో వివాహమైంది. ఆయన చిప్పాడ దివీస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. వారికి నాలుగేళ్లు, తొమ్మిది నెలల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే జనార్దన్ ఉద్యోగ నిమిత్తం ఈ కుటుంబం మొత్తం విశాఖపట్నం తగరపువలస సమీపంలోని జీరుపేటలో నివాసం ఉంటున్నారు. ఆమె ఈనెల 6న బాత్‌రూంలో కాలు జారి పడిపోయారు. ఆమె కుడి చేయి విరగడంతో కుటుంబసభ్యులు సంగివలసలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమెకు సర్జరీ చేసేందుకు బీమా (ఇన్స్యూరెన్స్) అనుమతులు రావాలని డాక్టర్లు చెప్పారు. అనుమతులు వచ్చాక సర్జరీ చేస్తామని తెలిపారు.. ఈనెల 8న అనుమతి రావడంతో.. ఈ 9వ తేదీ ఉదయం సర్జరీకి ఏర్పాట్లు చేశారు.

రేవతికి సర్జరీకి ముందు నొప్పి తెలియకుండా డాక్టర్లు మత్తు మందు ఇచ్చారు. అయితే ఈ క్రమంలో ఆ మత్తుమందు డోసు ఎక్కువ కావడంతో ఆమె కోమాలోకి వెళ్లింది. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమె భర్త జనార్దన్ ఆందోళన వ్యక్తం చేశారు. రేవతిని మెరుగైన వైద్యం కోసం.. ఆ ఆస్పత్రి నుంచి వేరే ఆసుపత్రిలో ఈనెల 10న చేర్పించారు. అయితే రేవతి పరిస్థితి రోజురోజుకీ విషమించడంతో బుధవారం మధ్యాహ్నం ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం కేజీహెచ్‌కు తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే రేవతి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోస్ట్‌మార్టమ్‌కు సహకరించేది లేదని మృతురాలి కుటుంబ సభ్యులు తేల్చి చెప్పారు. వారంతా ఆ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కొత్త పోర్టు.. ట్రయల్ రన్‌కు రెడీ..

**ఈ మూడు జిల్లాల రూపురేఖలు మారిపోతాయ్**

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు నిర్మాణాన్ని వేగవంతం చేసింది. 50 శాతం పనులు పూర్తయ్యాయి, జూన్ నాటికి ట్రయల్ రన్ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బెర్తుల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ పోర్టు పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఎంతో అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నారు. త్వరలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది.. ఈ క్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలో ముఖ్యమైన.. శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు పనుల్లో వేగం పెంచింది. సంతబొమ్మాళి మండలంలోని మూలపేట పోర్టు పనులు 50 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం పోర్టులో బెర్తుల పైలింగ్ పనులు పూర్తయ్యాయి. మొదటి బెర్తును జూన్ నాటికి పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు.. ఇటీవల జిల్లా పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఈ పోర్టును ఏడాదిలోగా పూర్తి చేస్తామని ప్రకటించారు.

ప్రస్తుతం మూలపేట పోర్టు నిర్మాణంలో కీలకమైన బెర్తుల నిర్మాణం వేగంగా జరుగుతోంది. మొత్తం మూడు జనరల్ బెర్తులు, ఒక కోల్ బెర్తు నిర్మిస్తున్నారు. ఒక్కో బెర్తుకు నిర్దిష్టమైన పొడవు, వెడల్పు ఉంటుంది. వీటిని త్వరగా పూర్తి చేయడానికి ప్రీకాస్ట్ స్లాబ్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. ఇందులో మొదటి బెర్తు ప్రీకాస్ట్ స్లాబ్ పనులు పూర్తయ్యాయి. పోర్టుకు వచ్చిన షిప్‌లు నిలబడటానికి అవసరమైన మేర మట్టిని తవ్వాల్సి ఉంది.. ఈ మేరకు మూడు డ్రెడ్జింగ్ యంత్రాలతో తవ్వుతున్నారు. దీనికి తోడుగా పోర్టుకు అనుసంధానంగా రోడ్డు, రైల్వే లైన్ పనులు కూడా జరుగుతున్నాయి.

దీని కోసం నేషనల్ హైవే 16ను టెక్కలి మండలం మోదుగవలస నుంచి నౌపడ మీదుగా మూలపేట పోర్టుకు రోడ్డు వేస్తున్నారు. ఈ రోడ్డు 13.8 కి.మీ పొడవు ఉంటుంది.. ఇటు పోర్టు నుంచి నౌపడ, కూర్మనాథపురం, యామలపేట, పోతునాయుడుపేట, కోటపాడు మీదుగా రైల్వే లైన్ నిర్మిస్తున్నారు. ఈ పనులు కూడా మొదలుపెట్టారు. సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం నుంచి మూలపేట పోర్టు వరకు రైల్వే ట్రాక్ వేయాల్సి ఉంది. దీని కోసం భూసేకరణ చేస్తున్నారు. 100 ఎకరాలకు గానూ 78.67 ఎకరాల భూసేకరణ పూర్తయింది.

మూలపేట పోర్టుకు విద్యుత్ సరఫరా కోసం టెక్కలి నుంచి 17 కి.మీ మేర విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తారు. తాగునీటి సరఫరా



కోసం వంశధార నది నుంచి పైపులైన్ల నిర్మాణం చేపట్టారు..పరిపాలన భవనాలు, సరకు నిల్వ గోదాముల నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేశారు. 'మూలపేట పోర్టులో పరిపాలనా భవనాలు, విద్యుత్ ఉప కేంద్రాలు, క్యాంటీన్, గేట్ కాంప్లెక్స్, ఫైర్ స్టేషన్, కోల్ స్టాక్ యార్డు, పార్కింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. దీని కోసం మూలపేట, విష్ణుచక్రం గ్రామాలను తరలించాల్సి ఉంది. పునరావాస కాలనీ కోసం నౌపడ వద్ద 56 ఎకరాలు సేకరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఎంతో అభివృద్ధి జరుగుతుందని' భావిస్తున్నారు. మొత్తానికి ఏపీకి, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు కీలకమైన మూలపేట పోర్టు పనుల్ని వేగవంతం చేశారు. ఈ పోర్టుతో శ్రీకాకుళంతో పాటుగా పక్కనే ఉన్న జిల్లాలకు కూడా ప్రయోజనం కలగనుంది.

# దుర్గం చెరువు తరహాలో కేబుల్ బ్రిడ్జి...

**దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.**



ఖమ్మం: నగరం కొత్త రూపు సంతరించుకో నుంది. హైదరాబాద్ దుర్గం చెరువు తరహా తీగల వంతెనను మున్నేరు నదిపై వేగంగా నిర్మిస్తున్నారు. రూ.180 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ కేబుల్ బ్రిడ్జి నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురానుంది. వాహనాలతో పాటు పర్యాటకుల కోసం ఫుట్‌పాత్‌లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. కేబుల్ బ్రిడ్జి పిల్లర్ల పనులు చివరి దశలో ఉండగా.. త్వరలోనే రాకపోకలు పునరుద్ధరిస్తారు.

హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.

ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.

వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.

ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

## రైతులకు నేరుగా అకౌంట్లోకి రూ.10 వేలు..!

తెలంగాణ: తెలంగాణలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారిని అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న వంటి పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయని, రైతులకు సత్వరమే పరిహారం అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల ఎల్లప్పుడూ సానుకూలంగా ఉంటుందని, ప్రకృతి



వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో కూడా రాష్ట్రంలో అకాల వర్షాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందజేసింది.

గత సంవత్సరం అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎకరాకు రూ. 10,000 చొప్పున పరిహారం అందించింది. ఈ చర్య ద్వారా వేలాది మంది రైతులకు ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈసారి కూడా అదే తరహాలో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందజేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ పరిహారం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ప్రభుత్వం రైతుల కోసం అనేక ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తోంది, వాటిలో రైతుభరోసా పథకం ఒకటి.

ఈ పథకం కింద ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించే ఈ నిర్ణయం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. అయితే దీనిపై అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు.

## "ఏం కామెడీగా ఉందా.. ఏంటా పిచ్చి వేషాలు.."

తెలంగాణ: సోషల్ మీడియాలో ఫేమ్ కోసం యువత చేసే విన్యాసాలు శృతి మించుతున్నాయి. ఆర్టీసీ బస్సు కండక్టర్‌తో ఓ యువకుడు చేసిన ప్రాంక్ వీడియో వైరల్ కావడంతో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నెటిజన్లు సైతం వీడియో తీసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులను జైల్లో వేయాలని.. కఠిన శిక్షలు అమలు చేయాలని నెటిజన్లు సైతం డిమాండ్ చేస్తున్నారు,

సోషల్ మీడియా రాకతో యువతలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా రీల్స్, ఛాలెంజ్ వీడియోలు, ప్రాంక్స్ పేరుతో సృష్టిస్తున్న హడావుడి కొంతమందిని తప్పుదారికి నడిపిస్తోంది. లైక్స్, షేర్స్, ఫాలోయింగ్ కోసం చేసే ప్రయత్నాలు కేవలం వారికే కాదు, ఇతరులకు కూడా సమస్యలు కలిగిస్తున్నాయి. పబ్లిక్ ప్లేస్‌లో అనుచితంగా ప్రవర్తించడం, అపరిచితులపై ప్రాంక్స్ చేయడం వంటి చర్యలు ఇప్పుడు నేరస్థుల జాబితాలోకి నెట్టేస్తున్నాయి.

ఉదాహరణకు.. ఇటీవల ఒక యువకుడు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కారుపై చిందులు వేస్తూ రీల్ తీశాడు. ఆ సమయంలో డ్రైవర్‌ను భయపెట్టి ప్రమాదాన్ని సృష్టించాడు. ఈ వీడియో వైరల్



కావడంతో పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. ఇదే తరహాలో మరికొంతమంది రోడ్డు మీద భయపెడుతూ ప్రాంక్‌లు చేశారు. వారిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ తరహా వ్యవహారాలు నేరచర్యలకు దారితీస్తున్నప్పటికీ.. యువత మాత్రం సోషల్ మీడియా 'ఫేమ్' అనే మాయలో కొట్టుకుపోతున్నారు. సమాజానికి హాని కలిగించేలా వీడియోలు తీయడం కన్నా, రియల్ టాలెంట్‌తో చక్కటి కంటెంట్ ఇవ్వడమే నిజమైన క్రియేటివిటీ అనే విషయం తెలిసే వరకు ఇలాంటి సమస్యలు కొనసాగే ప్రమాదం ఉంది. ఇలాంటిదే రీల్స్ పిచ్చిలో ఓ యువకుడు ఆర్టీసీ బస్ కండక్టర్‌తో ప్రవర్తించిన తీరు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సిటీ బస్సు కండక్టర్ తో అతడు ప్రాంక్ వీడియో చేస్తాడు.. ఆ వీడియో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఆ ట్వీట్‌లో ఏముందంటే.. 'ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను బెదిరిస్తూ వీడియో తీయడం ఎక్కడి వెర్రి కామెడీ..? సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి ఎన్ని పిచ్చివేషాలైన వేస్తారా!? మీ పాపులారిటీ కోసం నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తారా!? కామెడీ పేరుతో ఆర్టీసీ సిబ్బందికి విధులకు ఆటంకం కలిగిస్తే ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదు.

ఇలాంటి సోషల్ మీడియా పిచ్చిమాలోకాలపై పోలీస్ శాఖ సహకారంతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది అని హెచ్చరించారు'.. ఆయన ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా.. నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ వీడియో చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని.. ఒకడికి కరెక్ట్ గా శిక్ష పడితే మరొకరు ఇలాంటి పనులు చేయకుండా భయపడిపోతారని చెప్పాడు. వాడిని కనీసం వారం రోజులైనా జైల్లో పెట్టాలని మరో నెటిజన్ కామెంట్ చేశాడు. ఏది ఏమైనా విధులకు ఆటంకం కలిగిస్తూ ఇలాంటి వీడియోలు తీసే వారిపై ప్రభుత్వం కఠినం వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

## ఎక్సైజ్ శాఖ బంపరాఫర్.. ఎవరైనా.. ఎక్కడి నుంచైనా

తెలంగాణ: తెలంగాణలో మరో 28 బార్ల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ సిద్ధమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లు, మహబూబ్‌నగర్, నిజామాబాద్, బోధన్, సరూర్‌నగర్ జల్‌పల్లి మునిసిపాలిటీల్లో ఒక్కొక్కటి చొప్పున బార్లను ఏర్పాటు చేయనున్నారు. మే 15 నుంచి జూన్ 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. దేశంలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక్కరు ఎన్నైనా దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దరఖాస్తు ఫీజు రూపంలో రూ.100 కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. అయితే ఈ సారి ఆబ్కారీ శాఖ ఓ బంపరాఫర్ ప్రకటించింది.

తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో మరో 28 బార్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 25 బార్ల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. ఇప్పుడు మరో 28 బార్ల ఏర్పాటు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తూ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ 28 బార్లలో జీహెచ్ఎంసీ పరిధిలోనే 24 బార్లను ఏర్పాటు చేస్తుండగా.. మిగతా వాటిని మహబూబ్‌నగర్, నిజామాబాద్, బోధన్, సరూర్‌నగర్ జల్‌పల్లి మునిసిపాలిటీల్లో ఒక్కొక్క 2బీ బార్ల దరఖాస్తులకు నోటిఫికేషన్ జారీ చేశారు. నేటి నుంచి అనగా మే, 15 నుంచి జూన్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్నట్లు అధికారులు



తెలిపారు. గతంలో 2బీ బార్లకు పిలిచిన దరఖాస్తులతో బార్ లైసెన్స్ పొంది.. ఫీజులు చెల్లించకపోవడం, ఇతర కారణాలతో రద్దు చేయబడిన 16 బార్లకు, 2బీ బార్ల లైసెన్స్‌లు పొంది 90 రోజుల్లో అవసరమైన డాక్యుమెంటేషన్, ఫీజులు చెల్లించకుండా బార్ల నిర్వహణకు ముందుకు రాని 12 బార్లను తిరిగి పునరుద్ధరణ చేయడం కోసం తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. రూ.లక్ష డిపాజిట్తో దరఖాస్తు స్వీకరించనున్నట్లు ఆబ్కారీ శాఖ తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు బెట్ స్లాబ్ ఫీజు రూ.40లక్షలుగా జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.42లక్షలుగా నిర్ణయించినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు.

### ఎవరైనా.. ఎక్కడినుంచైనా.. ఎన్నైనా

అయితే గతానికి భిన్నంగా ఈసారి కొత్తగా దేశంలోని ఎవరైనా బార్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకునేందుకు అనుమతి కల్పించారు అధికారులు. అంతేకాక ఒక్కరు ఎన్నైనా దరఖా స్తులు చేసుకునేందుకు అనుమతించారు. లక్ష రూపాయల డిపాజిట్‌తో దరఖాస్తు స్వీకరించను న్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. దరఖాస్తు రుసుము డీడీ రూపంలో చెల్లించాలని, చెలించిన డబ్బు నాన్ రిఫండబుల్ అంటే తిరిగి వెనక్కి ఇవ్వరని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. డీడీలతో పాటు దరఖాస్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ కార్యాలయాల్లోనూ, ఆయా ప్రాంతాల్లో అందించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘం, పురపాలక కార్పొరేషన్లతో పాటు గుర్తించిన పర్యటాక కేంద్రాల్లో 1176 లైసెన్స్ పొందిన బార్లున్నాయి. వీటిలో దాదాపు సగం వరకు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ఈసారి ఎవరైనా.. ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకునేందుకు అనుమతించడమే కాక.. ఒక్కరు ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దీంతో ఈసారి దరఖాస్తు ఫీజు రూపంలో రూ.100 కోట్లు రావచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో విజయవాడ టాప్..

**మరి హైదరాబాద్ ఎక్కడ?**

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో దక్షిణ భారతదేశానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. త్రివేంద్రం రీజియన్, విజయవాడ రీజియన్ అగ్రస్థానంలో నిలిచాయి. ఆ తర్వాతి స్థానాల్లో బెంగళూరు, చెన్నై రీజియన్లు ఉన్నాయి. ఓవరాల్‌గా 93.66 శాతం సీబీఎస్ఈ పది ఫలితాల్లో ఉత్తీర్ణులు అయ్యారు. ఈ ఫలితాల్లో రీజియన్ల వారీగా వచ్చిన పాస్ పర్సంటేజీలను ఓ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్టు చేయగా.. మరి హైదరాబాద్ ఎక్కడ? అంటూ కొందరు వెటకారంగా పోస్టులు చేశారు.

ప్రస్తుతం పరీక్ష ఫలితాల సీజన్ నడుస్తోంది. టెన్త్, ఇంటర్, నీట్.. ఇలా వరుసబట్టి ఎగ్జామ్ రిజల్ట్స్ వస్తున్నాయి. ఇటీవలే సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాలు కూడా విడుదలయ్యాయి. 2024-25 విద్యాసంవత్సరానికి దేశవ్యాప్తంగా 23,71,939 మంది విద్యార్థులు సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు రాయగా.. 22,21,636 మంది పాసయ్యారు. అంటే 93.66 శాతం మంది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించిన పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారన్నమాట.

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో త్రివేంద్రం, విజయవా రీజియన్లు టాప్ పొజిషన్లో నిలిచాయ. ఈ రెండు రీజియన్లలో 99.97 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. 98.90 శాతం పాస్ పర్సంటేజీతో బెంగళూరు మూడో స్థానంలో ఉండగా.. 98.71 శాతం ఉత్తీర్ణతతో చెన్నై నాలుగో స్థానంలో నిలిచింది. అంటే సౌత్ రీజియన్‌దే అగ్రస్థానం.

ఇండియన్ టెక్ ఇన్‌ఫ్రా అనే ఎక్స్ హ్యాండిల్‌లో రీజియన్ల వారీగా సీబీఎస్ఈ ఉత్తీర్ణత శాతాన్ని వెల్లడించారు. ఇందులో విజయవాడ రీజియన్ టాప్ ప్లేస్‌లో ఉండటంతో బెజవాడ వాళ్లు మా ఊరు టాప్‌లో ఉందోచ్.. అని సంతోషం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. విజయవాడ ఎడ్యుకేషన్ హబ్ అంటూ తమ నగరం గురించి గొప్పగా చెప్పుకున్నారు.

అయితే ఈ జాబితాలో హైదరాబాద్ పేరు కనిపించకపోవడంతో.. కొందరు మాత్రం అనుచిత కామెంట్లతో తెలంగాణను ట్రోల్ చేసే ప్రయత్నాలు చేశారు. కొందరైతే చిల్లర ట్వీట్లు వేసి తెలంగాణ వాసులను అగౌరవపరిచే ప్రయత్నం చేశారు.

దీనికి తెలంగాణ వాళ్లు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. విజయవాడ రీజియన్ అంటే కేవలం విజయవాడ మాత్రమే కాదని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం ఈ రీజియన్ పరిధిలోకి





వస్తుందని చెబుతూ పోస్టులు చేస్తున్నారు. సీబీఎస్ఈకి 17 రీజియన్లు ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. దేశంలో ఐదు సీబీఎస్ఈ జోన్లు ఉన్నాయి. నార్త్ జోన్-1 ఢిల్లీ రీజియన్ కాగా.. నార్త్ జోన్-2 చండీగఢ్ రీజియన్. ఈ రెండు కాకుండా.. వెస్ట్ జోన్, సౌత్ జోన్, ఈస్ట్ జోన్ ఉన్నాయి. ఈ జోన్లను కాస్తా క్లస్టర్లు లేదా రీజియన్లుగా విభజించారు. గతంలో కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకే రీజియన్లో ఉండేవి. తర్వాత 2023లో విజయవాడ రీజియన్‌ను ఏర్పాటు చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ఈ రీజియన్ పరిధిలోకి వస్తాయి.

సీబీఎస్ఈ ఫలితాల్లో హైదరాబాద్ రీజియన్ ఎక్కడ అని ట్రోల్ చేస్తున్న వారికి తెలియని విషయం ఏంటంటే.. సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో ఏపీ కంటే మిన్నగానే తెలంగాణ ఫలితాలు సాధించింది. తెలంగాణ పాస్ రేట్ 99.85 శాతం ఉండగా.. ఏపీ పాస్ రేట్ 99.73 శాతంగా ఉంది. సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లోనూ తెలంగాణ 99.73 శాతం పాస్ రేట్ సాధించగా.. ఏపీ పాస్ రేట్ 99.5 శాతంగా ఉంది. రాష్ట్రాల వారీగా చూస్తే.. సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో దేశంలోనే తెలంగాణ టాప్ పొజిషన్లో నిలిచింది.

ఏపీ, తెలంగాణ అని కొట్టుకునే వాళ్లు తెలుసుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. 2023లో ఏర్పాటైన విజయవాడ రీజియన్ 2024 టెన్త్ ఫలితాల్లో 99.6 శాతం పాస్ రేట్‌తో దేశంలో రెండో స్థానంలో నిలిచింది. గతేడాది 12వ తరగతి ఫలితాల్లోనూ 99.04 శాతం పాస్ రేట్‌తో దేశంలో రెండో స్థానంలో నిలిచింది.



## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు..

తెలంగాణ: ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి విస్తీర్ణం నిబంధనలను తాత్కాలికంగా సడలించింది. 600 చ.అ. మించి పునాది వేసిన లబ్ధిదారులకు కూడా బిల్లులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. పునాది పైన 600 చ.అ లోపే ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇస్తే బిల్లులు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. అవగాహన లేని కారణంగా నిబంధనలు అతిక్రమించిన పేదవారికి ఇది నిజంగా ఊరటనిచ్చే అంశమే.

తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయింది. గృహ నిర్మాణ విస్తీర్ణంపై ఉన్న నిబంధనల విషయంలో లబ్ధిదారులకు సరైన అవగాహన ఉండటం లేదు. సొంత స్థలం కలిగిన పేదవారు 400 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో తమకు నచ్చిన విధంగా ఇల్లు నిర్మించుకోవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం ఐదు విడతల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది.

అయితే.. కొందరు లబ్ధిదారులు అవగాహన లోపంతో 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. దీంతో వారికి పునాది దశలో విడుదల చేయాల్సిన మొదటి విడత రూ. లక్ష బిల్లును అధికారులు నిలిపేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిని అనర్హులుగా పరిగణించి చెల్లింపులు నిలిపివేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందారు. తమకు నిబంధనల గురించి తెలియక పొరపాటు జరిగిందని.. తెలిస్తే 600 చదరపు అడుగులలోపే నిర్మాణం చేపట్టేవారమని వారు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

లబ్ధిదారుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం వారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. పునాది వరకు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టి మొదటి విడత బిల్లులు నిలిచిపోయిన లబ్ధిదారులు, పునాదిపై నిర్మాణం 600 చదరపు అడుగులలోపే పూర్తి చేస్తామని హామీ పత్రం సమర్పిస్తే వారికి బిల్లులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఊరట లభించింది.

ఈ పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున మొత్తం 31 గ్రామాల్లో 1906 ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరిలో పునాది స్థాయి వరకు నిర్మాణం పూర్తి చేసిన 200 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున మొదటి విడత చెల్లించారు. ప్రస్తుతం, ప్రతి నియోజకవర్గంలో మంజూరు చేసిన 3,500 ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. అధికారులు లబ్ధిదారులకు 600 చదరపు అడుగుల విస్తీర్ణం మించకుండా ఇల్లు నిర్మించాలని సూచిస్తున్నారు.

ఈ పథకం పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడానికి ప్రభుత్వం తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయం. నిబంధనల విషయంలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించడం లబ్ధిదారులకు నిజంగా ఊరటనిచ్చే విషయం. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## హైదరాబాద్ రోడ్లకు మహర్దశ..



హైదరాబాద్: హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధుల వేట ప్రారంభించిన హెచ్ఎండీఏ రూ.20,000 కోట్లను బాండ్లు, రుణాల రూపంలో సేకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిధులను ప్రధానంగా ఎలివేటెడ్ కారిడార్లు, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల నిర్మాణానికి వినియోగించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ఆర్ఆర్ఆర్ వరకు కొత్త రహదారుల ప్రాజెక్టులు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయి. ఈ లక్ష్య సాధన కోసం 'ట్రస్టు కాపిటల్' అనే మర్చంట్ బ్యాంకును సలహాదారుగా నియమించారు.

హెచ్ఎండీఏ ప్రధాన ఆదాయ మూలాలుగా ప్లానింగ్ విభాగం నుంచి వచ్చే రెవెన్యూ, లేఅవుట్ల అమ్మకాలు, టోల్ చార్జీలు ఉన్నాయి. ప్లానింగ్ విభాగం నుంచి సుమారు రూ.1,500 కోట్లు వస్తుండగా.. ఇది త్వరలో రూ.2,000 కోట్లను అధిగమించే అవకాశముంది. ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో రూ.500 కోట్లు చూపించగలిగితే.. అదనంగా రూ.5,000 కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉంది.

అంతేకాదు.. గతంలో కోకాపేట, బుద్వేల్, మోకిల్లా తదితర ప్రాంతాల్లో జరిగిన లేఅవుట్ల అమ్మకాల ద్వారా రూ.13,000 కోట్లకు పైగా ఆదాయం వచ్చిన అనుభవంతో, ఇప్పుడు మరోసారి ఆ స్థాయిలో రికార్డు ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఓఆర్ఆర్ టోల్ వసూళ్లతో పాటు సికింద్రాబాద్-శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్, ఫ్యూచర్ సిటీ-ఆమనగల్ రోడ్డుపై టోల్ వసూలు చేయాలని ప్రణాళిక వేస్తోంది. ఈ ఆదాయాల ఆధారంగా భవిష్యత్ బాండ్లు విడుదల చేయాలని హెచ్ఎండీఏ భావిస్తోంది.

తెలంగాణలో రహదారుల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి. కొత్త రహదారుల ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న రహదారులను కూడా విస్తరిస్తున్నారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు తెలంగాణకు ఒక గేమ్-ఛేంజర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరంలో ఈ రీజినల్ రింగ్ రోడ్డును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మిస్తున్నారు. మొత్తం 5 ప్యాకేజీలలో దాదాపు 7 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఉత్తర భాగాన్ని పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది.

# వేతనాల పెంపుపై ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్.. కీలక ప్రకటన చేసినట్లుగా తెలుస్తోంది. ఎప్పటినుంచో ఉద్యోగులకు వేతనాల పెంపు వాయిదా వేస్తూ వస్తున్న ఈ కంపెనీ ఇప్పుడు ఫిబ్రవరి నెలాఖర్లోగా ఇంక్రిమెంట్ లెటర్స్ అందించనున్నట్లు తెలిసింది. దీని గురించి ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు వెల్లడించినట్లు పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి.

ఐటీ ఉద్యోగులకు గత కొంత కాలంగా గడ్డు పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఆయా ఐటీ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తుండటం ఒక కారణం కాగా.. ఖర్చుల్ని తగ్గించుకోవడంలో భాగంగా ఆయా కంపెనీలు ఉద్యోగుల్ని తొలగిస్తూ కూడా వస్తున్నాయి. ఆర్థిక మందగమనం నేపథ్యంలో.. ఈ రంగానికి డిమాండ్ తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రముఖ టెక్ కంపెనీలు పెద్ద మొత్తంలో ఉద్యోగుల్ని తొలగించడం.. ఆ తర్వాత ఇదే ఎఫెక్ట్ దేశీయ ఐటీ కంపెనీలపైనా పడటం తెలిసిందే. దీంతో.. ఇక్కడ కూడా ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం.. ఇతర ప్రోత్సాహకాలు తగ్గించడం.. కొత్తగా ఉద్యోగుల్ని నియమించుకోకపోవడం వంటివి జరిగాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రముఖ ఐటీ కంపెనీలు కీలక ప్రకటనలు చేశాయి. చాలా వరకు వేతనాల పెంపును ప్రకటించాయి. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో మంచి ఫలితాల్ని నమోదు చేయడం ఇందుకు ఒక కారణం. ఇన్ఫోసిస్ కూడా ఫలితాల సందర్భంగా.. దీనిపై ప్రకటన చేయగా.. ఇప్పుడు ఎప్పుడు వేతనాల పెంపు అమల్లోకి వస్తుందో తెలియజేసినట్లు సమాచారం.

ఫిబ్రవరి నెల ఆఖర్లోనే ఇన్ఫోసిస్.. తమ ఉద్యోగులకు వేతనాల పెంపునకు సంబంధించి ఇంక్రిమెంట్ లెటర్స్ అందించనుందంట. అయితే.. సగటున ఉద్యోగులకు 5 నుంచి 8 శాతం వరకు వేతనాల పెంపు ఉంటుందని.. ఇన్ఫోసిస్ వేతనాల పెంపు వ్యవహారం గురించి తెలిసిన కొందరు వ్యక్తులు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వేతనాల పెంపు ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడిప్పుడే ఐటీకి మళ్లీ డిమాండ్ పెరుగుతుండటం సహా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తమ బడ్జెట్ అంచనాలు పెరుగుతాయని టెక్ కంపెనీలు అంచనా వేస్తున్నాయి. మన ఐటీ కంపెనీలకు ఆదాయం ఎక్కువగా నార్త్ అమెరికా నుంచే వస్తుందన్న సంగతి తెలిసిందే. మరోవైపు బ్యాచ్‌ల వారీగా ఇన్ఫోసిస్.. ప్రమోషన్ లెటర్స్ ఇప్పటికే ఇస్తోందని సమాచారం. డిసెంబర్ నెలలోనే తొలి బ్యాచ్‌కు ఇచ్చిందని.. ఇప్పుడు ఫిబ్రవరిలో రెండో దశ ప్రమోషనల్ లెటర్స్ ఇస్తుందని తెలుస్తోంది.

# ఉద్యోగులకు దిగ్గజ టెక్ కంపెనీ షాక్..



దిగ్గజ టెక్ సంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ మరోసారి షాకింగ్ నిర్ణయం తీసుకుంది. భారీగా ఉద్యోగుల తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి ఏకంగా 4 వేల మందికి పింక్ స్లిప్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 10నే ఉద్యోగులకు మెమోలు అందించనుందని పలు మీడియా నివేదికుల చెబుతున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ తమ ఉద్యోగులకు షాకిచ్చింది. మరోసారి భారీగా తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం మేర తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. అంటే దాదాపు 4000 మందిపై ప్రభావం పడనుందని అంతర్జాతీయ మీడియాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి 10వ తేదీనే లేఆఫ్స్‌కి సంబంధించిన మెమోలు ఉద్యోగులు అందించనున్నారని సమాచారం. ఇందుకు సంబంధించిన ఓ మెమో లీకైనట్లు బిజినెస్ ఇన్‌సైడర్ న్యూస్ సంస్థ ఓ కథనం ప్రచురించింది. కంపనీలో పని తీరు సరిగా లేని ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మెటా వర్గాలు తెలిపినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది మెటో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం భారీగా పెట్టుబడి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కి తెరతీసినట్లు టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నిర్ణయంతో కంపెనీలోని 5 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఈ విషయంపై గత నెలలో సిబ్బందితో మాట్లాడిన కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్లారిటీ ఇచ్చారు. సరైన పని తీరు లేని వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా అంతర్జాతీయంగా మొత్తం 12 దేశాల్లో ఈ లేఆఫ్స్ ఉంటాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే, ఉద్యోగాలు కోల్పోయిన వారికి సంస్థ నుంచి అందాల్సిన ఆర్థిక, వృత్తి పరమైన సహాయం అందుతుందని మార్క్ జుకర్‌బర్గ్ తెలిపారు. ఈసారి 3000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని తొలుత వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆ సంఖ్య 4 వేలకు చేరినట్లు తెలుస్తోంది. భారీగా లేఆఫ్స్ చేపట్టడం టెక్ ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళనలు పెంచుతోంది.

కోవిడ్-19 మహమ్మారి విజృంభణ తర్వాత టెక్, ఐటీ ఇండస్ట్రీలో భారీగా లేఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది నుంచి కాస్త కోలుకున్నప్పటికీ ఉద్యోగుల్లో మాత్రం ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, సేల్స్ ఫోర్స్ వంటి ఇతర సంస్థలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. దీంతో మరోసారి టెక్ ఉద్యోగుల భవిష్యత్తు అయోమయంలో పడిపోయిందని చెప్పవచ్చు. చాలా సంస్థలు ఉద్యోగుల పనితీరుపై ఫోకస్ పెట్టాయి. సరిగా లేని ఉద్యోగులను ఇళ్లకు పంపించేస్తున్నాయి.

# మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం..



దేశీయ దిగ్గజ అసెట్ మెనేజ్మెంట్ కంపెనీల్లో ఒకటైన టాటా మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఏఎంసీకి చెందిన రెండు పాపులర్ ఈక్విటీ ఫండ్ పథకాలను విలీనం చేస్తేందుకు ఆమోదం తెలిపింది. టాటా క్వాంట్ ఫండ్ టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ స్కీమ్స్ విలీనం కానున్నాయి. క్వాంట్ ఫండ్‌ను ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌గా వ్యవహరిస్తారు. ఇక ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌ను సర్వైవింగ్ స్కీమ్‌గా వ్యవహరిస్తారు. అంటే ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా అందుబాటులో ఉండనుందని అర్థమవుతోంది. ఈ రెండు ఫండ్స్ విలీనం చేసేందుకు రికార్డ్ తేదీని మార్చి 21, 2025గా టాటా మ్యూచువల్ ఫండ్స్ నిర్ణయించింది. ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసుల ద్వారా సమాచారం అందించింది.

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (మ్యూచువల్ ఫండ్స్) రెగ్యులేషన్స్ 1996లోని రెగ్యులేషన్ 18ప్రకారం ఈ విలీనం ఉండనుందని టాటా మ్యూచువల్ ఫండ్ తెలిపింది. 30 రోజుల్లోగా ఈ విలీనం అమలులోకి రానుంది. మెర్జర్ స్కీమ్ కి చెందిన యూనిట్ హోల్డర్లకు ఎలాంటి ఎగ్జిట్ లోడ్ ఉండదు. అంటే టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లు ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లోకి మారతారని, ఈ మార్పు సమయంలో ఎలాంటి ఛార్జీలు ఉండవని నోటీసులో పేర్కొంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 13, 2025 నుంచి టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది.

విలీనం అయ్యే స్కీమ్ టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లకు రాతపూర్వక సమాచారాన్ని అందిస్తున్నట్లు టాటా మ్యూచువల్ ఫండ్ తెలిపింది. కొత్త స్కీమ్ టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ఎన్ని యూనిట్లు వస్తాయి, పన్ను సమస్యలు ఏముంటాయి, ఆర్థిక సమాచారం వంటి వివరాలు అందిస్తున్నట్లు పేర్కొంది. రికార్డ్ తేదీ మార్చి 21 నుంచి టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లు టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ యూనిట్ హోల్డర్లుగా మారనున్నారు.

మరోవైపు.. ప్రస్తుత నియంత్రణ అవసరాల పరంగా టాటా క్వాంట్ ఫండ్లలోని యూనిట్ హోల్డర్లు విలీనానికి అనుకూలంగా లేకుంటే ఎటువంటి నిష్క్రమణ లోడ్ లేకుండా ప్రస్తుత నికర ఆస్తి విలువ వద్ద యూనిట్లు విక్రయించేందుకు ఒక ఆప్షన్ ఇస్తారు. విలీనానికి అంగీకరించని యూనిట్ హోల్డర్లు ఫిబ్రవరి 19, 2025 నుంచి మార్చి 20, 2025 వరకు ఎగ్జిట్ ఆఫర్ ఉంటుంది. మార్చి 20, 2025 నాటికి ఎలాంటి రిడంప్షన్ లేదా స్విచ్ రిక్వెస్ట్ రాకుంటే ఆటోమేటిక్‌గా టాటా క్వాంట్ ఫండ్ యూనిట్లు టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా మారతాయి.

# 7 రోజుల్లో 40 శాతం జంప్!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం సెషన్లో ఆరంభంలో భారీగా పడిపోగా.. ఆఖర్లో తేరుకున్నాయి. అయినప్పటికీ నష్టాల్లోనే ముగిశాయి. గత 5 సెషన్లు మాత్రం స్టాక్ మార్కెట్లు కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. మార్కెట్లు భారీగా పడిపోయినప్పటికీ ఒక స్టాక్ మాత్రం 7 సెషన్లుగా అప్పర్ సర్క్యూట్ కొడుతూనే ఉంది. దీని గురించి చూద్దాం.

స్టాక్ మార్కెట్లు గత కొద్ది రోజులుగా తీవ్ర ఒడుదొడుకుల్లో లోనవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు.. మార్కెట్లో అనిశ్చితికి కారణమవుతోంది.

ట్రంప్ వరుసగా దిగుమతి సుంకాలు విధిస్తుండగా.. భారత స్టాక్ మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపిస్తోంది. ఇవాళ్టితో (బుధవారం) మినహాయిస్తే గత 5 సెషన్లలో చూసినట్లయితే సెన్సెక్స్ ఏకంగా 2 వేల పాయింట్లకుపైగా పడిపోయింది. నిఫ్టీ కూడా భారీగానే పతనమైంది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ. 17 లక్షల కోట్లకుపైగా తగ్గింది. అయితే బుధవారం సెషన్లో మాత్రం కాస్త ఊరట దక్కింది.

ఫిబ్రవరి 12న కూడా ఆరంభంలో స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లకుపైగా పడిపోగా.. ఇంట్రాడేలో తేరుకుంది.




మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో లాభాల్లోకి వచ్చిన సూచీలు ఆఖర్లో మాత్రం స్వల్ప నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ చివరకు 120 పాయింట్లకుపైగా పడిపోయి 761,71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 26 పాయింట్లు తగ్గి 23,045 వద్ద స్థిరపడింది.

అయితే గత కొన్ని రోజులుగా మార్కెట్లు ఇలా నష్టపోతున్నప్పటికీ.. ఒక స్టాక్ గురించి మనం ప్రధానంగా మాట్లాడుకోవాలి. మార్కెట్ లాభనష్టాలతో సంబంధం లేకుండా ఇది వరుసగా అప్పర్ సర్క్యూట్స్ కొడుతూనే ఉండటం విశేషం. అదే శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ లిమిటెడ్. బుధవారం సెషన్లో ఈ స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టి రూ. 522.10 వద్ద స్థిరపడింది. ఈ క్రమంలోనే వరుసగా వారం రోజులుగా ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్లోనే ఉండటం విశేషం.

చివరగా ఫిబ్రవరి 3న ఈ స్టాక్ ధర రూ. 371.15 వద్ద ఉండగా.. ఫిబ్రవరి 4, 5, 6, 7, 10, 11, 12 ఇలా వరుసగా ఏడో సెషన్లో కూడా 5 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. దీంతో ఇన్వెస్టర్లు పండగ చేసుకున్నారని చెప్పొచ్చు. ఇక కంపెనీ మార్కెట్ విలువ రూ. 1.32 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 2219.95 కాగా.. కనిష్ట ధర రూ. 41.25 గా ఉంది.

గత 5 రోజుల్లో 21 శాతానికిపైగా పెరిగింది. నెలలో మాత్రం 40 శాతానికిపైగా నష్టాల్ని అందించింది. ఏడాది వ్యవధిలో చూస్తే 1100 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఐదేళ్లలో చూస్తే 38 వేల శాతానికిపైగా పెరగడం మరో విశేషం.

అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మర్చిపోవద్దు. అప్పుడు మాత్రమే ఎక్కువగా రిస్క్ లేకుండా రిటర్న్స్ అందుకోవచ్చు.

# అమెరికన్లలో తీవ్ర భయాందోళనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో ఎలాన్ మస్క్ చాలా కీలక వ్యక్తిగా మారారు. ఇప్పటికే ఆయనకు డోజ్ బాధ్యతలు అప్పగించిన ట్రంప్.. తాజాగా మరిన్ని అధికారాలను కట్టబెట్టారు. దీంతో ఎలాన్ మస్క్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని అమెరికన్లలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా ప్రభుత్వ ఉద్యోగాల్లో కోతలు విధించి.. అనవసర ఖర్చును నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ట్రంప్, మస్క్ అనేక సంచలన నిర్ణయాలకు తెరతీస్తున్నారు.

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. తన 2.0 పాలనలో సంచలన నిర్ణయాలు ఉంటాయని మొదటి నుంచీ చెబుతూనే ఉన్నారు. వృథా ఖర్చులు తగ్గించి.. ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నియామకాలు, తొలగింపులు చూసుకునేందుకు.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ-డోజ్‌ను ట్రంప్ ఏర్పాటు చేశారు. ఈ డోజ్ బాధ్యతలను ప్రపంచ అపర కుబేరుడు.. టెస్లా, స్పేస్ ఎక్స్, ట్విటర్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డోజ్.. అధికంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. మరోవైపు.. తాజాగా ఎలాన్ మస్క్‌కు మరిన్ని అధికారులు ట్రంప్ కట్టబెట్టడంతో అమెరికాలో భారీగా ఉద్యోగాల కోతలు ఉంటాయని అమెరికన్ల భయపడిపోతున్నారు.

తాజాగా ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్‌కు మరిన్ని అధికారాలు కల్పించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. అయితే ట్రంప్ సంతకం చేసే సమయంలో ఓవల్ ఆఫీస్‌లో ఎలాన్ మస్క్ తన నాలుగేళ్ల కుమారుడు %శ్ధ ా–శఅఅ% తో కలిసి ఉండడం గమనార్హం. ఈ నిర్ణయంతో అమెరికాలో భారీగా ప్రభుత్వ ఉద్యోగాల కోతలు ఉండనున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇక నుంచి అమెరికా ఫెడరల్ ఏజెన్సీలు.. డోజ్‌ను సంప్రదించిన తర్వాతే ఉద్యోగులను నియమించుకోవడం, తొలగించడం చేయాలని తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ట్రంప్ వెల్లడించారు. ప్రతీ ఫెడరల్ ఏజెన్సీ తక్కువ ఉద్యోగులతో పనిచేయాలని.. అవసరమైన మేరకు మాత్రమే కొత్త ఉద్యోగులను తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డోజ్ పనితీరును డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు గుప్పించారు. ఇక డోజ్ తీసుకుంటున్న నిర్ణయాలపై దావాలు నమోదు అవుతున్నా.. వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని మస్క్‌కు సూచించారు. అమెరికా ప్రభుత్వంలో భారీ సంస్కరణలు తీసుకువచ్చేందుకే రిపబ్లికన్ పార్టీని అమెరికన్లు



ఓటు వేసి గెలిపించారని ఎలాన్ మస్క్ తెలిపారు. అందుకే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని.. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని పేర్కొన్నారు. పారదర్శకంగా పనిచేసేందుకు డోజ్ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుందని వివరించారు. వృథా ఖర్చులు, అనవసర ఉద్యోగులను తగ్గించకపోతే అమెరికా దివాలా తీస్తుందని ఎలాన్ మస్క్ వెల్లడించారు.

# 7 వేలకు పైగా కోళ్లను చంపిన మహారాష్ట్ర సర్కారు!

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రను బర్డ్ ఫ్లూ కుదిపేస్తోంది. ఇప్పటికే బర్డ్ ఫ్లూ కారణంగా అనేక కోళ్లు, పక్షులు, జంతువులు మృత్యువాత పడగా.. తాజాగా మహారాష్ట్ర సర్కారే కోళ్లను చంపేస్తోంది. అలాగే బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే గుడ్లను సైతం నాశనం చేస్తోంది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్కారు చెబుతుండగా.. ప్రజలంతా తీవ్రంగా భయపడిపోతున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతమైన 7 ప్రాంతాలను గుర్తించింది. ఈక్రమంలోనే అక్కడ ఉన్న 7,200 కోళ్లను చంపేసింది. అలాగే 2 వేల 230 గుడ్లను నాశనం చేసింది. చంద్రపూర్ జిల్లాలోని మంగ్లీ గ్రామంలో తాజాగా బర్డ్ ఫ్లూ వ్యాప్తిని చెందింది. ఈక్రమంలోనే అక్కడి నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఇప్పటికే 2,065 కోళ్లు చనిపోయాయి.

అయితే విషయం గుర్తించిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రభావిత ప్రాంతం నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్ని కోళ్లు, గుడ్లు, పశుగ్రాసాన్ని నాశనం చేయాలని నిర్ణయించింది. ఈక్రమంలోనే చంద్రాపూర్ జిల్లాలో 1,165 గుడ్లతో పాటు 50 కిలోల దాణాను నాశనం చేయించింది. అలాగే కోళ్ల పెంపకం దారులకు నష్ట పరిహారంగా రూ.2,91,963 అందించారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు మహారాష్ట్రలోని లాతూర్, నాందేడ్, నాగ్‌పూర్, థానే, రాయ్‌గఢ్, చంద్రాపూర్ జిల్లాల నుంచి ఇప్పటి వరకు మొత్తంగా 7 బర్డ్ ఫ్లూ ప్రభావిత కేంద్రాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా లాతూర్ జిల్లాలోని ఉద్గిర్ తాలూకాలో 71 కాకులు చనిపోయాయి. ఈక్రమంలోనే వీటికి పరీక్షలు చేయగా.. బర్డ్ ఫ్లూ కారణంగానే ఇవి ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. కేవలం కాకులు, కోళ్లలోనే కాకుండా పులులు, చిరుతలు, రాబందుల్లోనూ బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయినట్లు వివరించారు. అలాగే నాగ్‌పూర్‌లోని గోరేవాడ రెస్క్యూ సెంటర్‌లో ఉంచిన 3 పులులు, ఒక చిరుత పులి సహా 693 జంతువులు, పక్షులు బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోయిట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందులో మూడు తెల్లటి వీపు గల రాబందులు కూడా ఉన్నట్లు చెప్పారు. పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ.. వ్యవస్థీకృత పౌల్ట్రీ సంస్థల నుంచి ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నివేదించబడలేదని తెలిపారు. కోళ్ల ఫాంల యజమానులు బయో భద్రతా చర్యలు చేపట్టారని.. ముఖ్యంగా కోళ్లు వలస పక్షులతో సంబంధంలోకి రాకుండా చూసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వీటి వల్లే బర్డ్ ఫ్లూ వ్యాప్తిని నివారించవచ్చని స్పష్టం చేశారు.

# ప్రపంచంలోనే అవినీతి దేశంగా దక్షిణ సూడాన్



ప్రపంచంలోనే అత్యంత అవినీతి కలిగిన దేశంగా ఈ ఏడాది దక్షిణ సూడాన్ చెత్త రికార్డు సృష్టించింది. ఇక అవినీతి అతి తక్కువ ఉన్న దేశంగా డెన్మార్క్ తొలి స్థానంలో నిలిచింది. ఈ అవినీతి దేశాల జాబితాలో భారత్ 96వ స్థానంతో సరిపెట్టుకుంది. అది గత ఏడాదితో పోల్చితే 3 స్థానాలు పడిపోయింది. మొత్తం ప్రపంచంలోనే 180 దేశాలతో జాబితా రూపొందించింది. అయితే గత 3 ఏళ్లుగా వరుసగా భారత్ స్థానం పడిపోతుండటం గమనార్హం.

2024 ఏడాదికి సంబంధించి ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితా తాజాగా విడుదలైంది. గతేడాదికి సంబంధించి కరప్షన్ పెర్సెప్షన్స్ ఇండెక్స్‌ను ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే సంస్థ విడుదల చేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచీని విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ స్థానం మరోసారి పడిపోయింది. 2023 ఏడాదిలో 93వ స్థానంలో ఉన్న భారత్.. 2024కు వచ్చే సరికి మూడు స్థానాలు పడిపోయి.. 96వ స్థానంలో నిలిచింది. ప్రతీ సంవత్సరం నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఎలా ఉంది అనే అంచనాలతో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. టాప్-5లో డెన్మార్క్, ఫిన్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్, లక్సంబర్గ్ నిలిచాయి.

ఆయా దేశాల్లో ఉండే అవినీతిని బట్టి ఈ సూచీలో 0 నుంచి 100 వరకు స్కోర్‌ను కేటాయించారు. సున్నా స్కోర్ ఉంటే అత్యంత అవినీతి దేశంగా.. 100 స్కోర్ సాధిస్తే అసలు అవినీతి లేని దేశంగా పరిగణిస్తారు. ఈ లిస్ట్‌లో మొట్టమొదటి స్థానంలో డెన్మార్క్ నిలిచింది. 100 స్కోరుకు గానూ డెన్మార్క్ 90 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండో స్థానంలో ఉంది. మరోవైపు.. 84 పాయింట్లతో సింగపూర్ మూడో స్థానంలో.. 83 పాయింట్లతో న్యూజిలాండ్ నాలుగో స్థానంలో.. 81 పాయింట్లతో లక్సంబర్గ్ ఐదో స్థానంలో నిలిచాయి.

ఇక అవినీతి దేశాల జాబితాలో భారత్ 96వ స్థానంలో ఉన్నట్లు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. 100 పాయింట్లకు గానూ భారత్ కేవలం 38 స్కోరు సాధించినట్లు పేర్కొంది. అయితే అంతకుముందు ఏడాది 2023లో 39 పాయింట్లతో భారత్ 93వ స్థానంలో ఉండగా.. 2024 ఏడాదిలో మాత్రం మూడు స్థానాలు పడిపోయి 96వ స్థానంలో నిలిచింది. అంతకుముందు 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో భారత్ నిలిచింది. ఇక ఈ జాబితాలో చైనా 76వ స్థానంలో ఉంది. భారత్‌కు పొరుగున ఉన్న దేశాలైన పాకిస్తాన్ 27 పాయింట్లతో 135వ ర్యాంకులో ఉంది. 32 పాయింట్లతో శ్రీలంక 121వ ర్యాంకు.. బంగ్లాదేశ్ 149వ ర్యాంకులో ఉన్నాయి. తాలిబన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ కేవలం 17 పాయింట్లతో 165వ స్థానంలో ఉంది. ఇక ఈ అవినీతి దేశాల జాబితాలో అత్యంత అవినీతిమయమైన దేశంగా దక్షిణ సుడాన్ నిలిచింది. కేవలం 8 పాయింట్లతో ఈ లిస్ట్‌లో అట్టడుగున 180వ స్థానంలో నిలిచింది. కింది నుంచి రెండో స్థానంలో 9 పాయింట్లతో 179వ స్థానం.. 10 పాయింట్లతో వెనుజులా 178వ స్థానం.. 12 పాయింట్లతో సిరియా 177వ స్థానం.. లిబియా 13, ఈక్వటోరియల్ గునియా 13, నికరాగ్వా 15తో అత్యంత అవినీతిమయమైన దేశాలుగా నిలిచాయి.

# ఉచితాలతో ప్రజలను సోమరులుగా మారుస్తున్నారు..

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత వాగ్దానాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ హామీలను తప్పుపట్టిన సుప్రీంకోర్టు... ఉచిత ప్రకటనలు సరికాదని హితవు పలికింది. ఆ విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. ఇది ప్రజలను సోమరులుగా మారుస్తుందని వ్యాఖ్యానించింది. ఉచిత రేషన్, డబ్బు అందడం వల్ల ఎవరూ పనిచేయడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇలాంటివి మానుకోవడం ఉత్తమమని అభిప్రాయపడింది. గతంలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలు చేసింది.

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించిన ఉచితాలను తప్పుబట్టింది. ఉచితంగా రేషన్, నగదు అందుతుండటంతో ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. ఉచితాలతో పని చేయకుండా ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారని పేర్కొంది. ఎన్నికల్లో ఉచిత పథకాలను ప్రకటించే విధానం మంచిది కాదని అభిప్రాయపడింది. ఉచిత పథకాలతో లబ్దిదారులను పరాన్నజీవులుగా మారుస్తున్నామని జస్టిస్ బిఆర్ గవాయ్ మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలన్న పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు స్పందించింది. ఈ అంశంపై విచారణను ఆరు వారాల పాటు వాయిదా వేసింది.

జనవరిలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. ఎన్నికలు రాగానే లాడ్లీ బెహెన్‌తో పాటు పలు పథకాలను ప్రకటించి.. సొమ్ములను పంచిపెడతారని మండిపడింది. ఢిల్లీలో ఇప్పుడు ఓ పార్టీ రూ.2,500 ఇస్తామంటే.. ఇంకో పార్టీ తాము దీనికి రెట్టింపు ఇస్తామని హామీ ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉచితాలకు డబ్బులు ఉంటాయని, కోర్టుల్లో పనిచేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి మాత్రం ఉండవని తూర్పారబట్టింది. గతంలో సీనియర్ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో ఉచితాలు అంటే ఏమిటి? అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. దీనిని తాము అడ్డుకోలేమని తేల్చిచెప్పింది. అంతేకాదు, సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ, తాగునీరు వంటివి సౌకర్యాలు ఉచితాలుగా పరిగణించవచ్చా? ప్రజల హక్కా..? అని ప్రశ్నించింది

అయితే, ఉచితాలపై అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. 2013లో సుబ్రమణ్యం బాలాజీ కేసులో మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేసింది. 'అర్హులైన వ్యక్తులకు కలర్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటి రూపంలో పెద్ద మొత్తంలో పంపిణీ చేయడం అనేది నేరుగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించింది.. ఇందులో జోక్యం చేసుకోలేము' అని కోర్టు స్పష్టం చేసింది. కాగా, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ పోటాపోటీగా ఉచితాలను ప్రకటించాయి. దీనిని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత తాయిలాలు.. నగదు ఆధారిత పథకాలపై అత్యవసర విచారణ చేపట్టాలని కోరారు. దీనిని పరిశీలించిన హైకోర్టు. అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది




# RRR మించి 'పెద్ది'..



బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దు కుంటున్న ఈ పాన్ ఇండియా చిత్రం 'రంగస్థలం' కంటే గొప్పగా ఉంటుందని చెర్రీ ధీమా వ్యక్తం చేశారు. లండన్‌లో అభిమానులతో మాట్లాడుతూ 30 శాతం షూటింగ్ పూర్తయిందని, మిగతా భాగం మరింత అద్భుతంగా ఉంటుందని తెలిపారు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా 2026 మార్చి 27న విడుదల కానుంది.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'పెద్ది' అనే సినిమాలో నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది సమ్మర్ సీజన్ లో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రంపై మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే తర్వాత చెర్రీకి సరైన హిట్టు పడలేదు. తండ్రితో కలిసి నటించిన 'ఆచార్య'.. శంకర్ డైరెక్షన్ లో చేసిన 'గేమ్ ఛేంజర్' సినిమాలు డిజాస్టర్లుగా మారాయి.

ఈసారి కచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టాల్సిన తరుణంలో, 'పెద్ది' సినిమాపై చరణ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు. రామ్ చరణ్ ఇటీవల లండన్ వెళ్లిన సంగతి తెలిసిందే. మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో తన మైనపు విగ్రహ ఆవిష్కరణ కోసం మెగా ఫ్యామిలీని వెంటబెట్టుకొని వెళ్లారు. అక్కడ చిరు, 'చిరుత'కి ఘన స్వాగతం లభించింది. ఈ ఉత్సాహంలో ఫ్యాన్స్ మీట్ లో చెర్రీ మాట్లాడుతూ 'పెద్ది' సినిమాకి సంబంధించిన కీలక అప్డేట్స్ పంచుకున్నారు. ఇప్పటికే ముప్పై శాతం షూటింగ్ కంప్లీట్ అయిందని తెలిపారు. ఇది 'రంగస్థలం' సినిమా కంటే పెద్దదిగా, మరింత బెటర్ గా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాదు 'రాసిపెట్టుకోండి' అని చరణ్ స్టేట్మెంట్ ఇచ్చేసారు.

రామ్ చరణ్ మాట్లాడుతూ.. "రంగస్థలం, సినిమాల కన్నా చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నాను. ఇది నేను మామూలుగా అన్ని సినిమాలకు చెప్పను.. మీరు కచ్చితంగా రాసిపెట్టుకోండి.. షూటింగ్ 30 శాతం పూర్తయింది. మిగతా 70 శాతం కోసం వెయిట్ చేయండి. ఇంకా చాలా చాలా బాగుంటుంది" అని అన్నారు. లండన్ వేదికగా చెర్రీ చెప్పిన మాటలు ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఇంత కాన్ఫిడెంట్ గా చెబుతున్నాడంటే, సినిమా నెక్స్ట్ లెవల్ లో ఉంటుందని ఫిక్స్ అయిపోయారు. బాక్సాఫీస్ రికార్డులను బ్రేక్ చేయడం గ్యారంటీ అని కామెంట్స్ చేస్తున్నారు.

'పెద్ది' అనేది ఉత్తరాంధ్ర రూరల్ బ్యాక్ డ్రాప్ లో రూపొందు తున్న ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా. 'రంగస్థలం' తర్వాత రామ్ చరణ్ ఈ జోనర్ లో చేస్తున్న సినిమా ఇది. ఇందులో ఊర మాస్ లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ కి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. క్రికెట్ బ్యాట్ తో చెర్రీ కొట్టిన ఫస్ట్ షాట్ యూట్యూబ్ ను షేక్ చేసింది. బుచ్చిబాబు ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడనే నమ్మకాన్ని కలిగించింది. ఇప్పుడు చరణ్ సైతం ఈ సినిమాపై హైప్ ఎక్కిస్తున్నారు. ఏకంగా రంగస్థలం సినిమాల కన్నా ఎగ్జైటెడ్ గా ఉన్నానని చెబుతున్నారు.

'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్, మీర్జాపూర్ మున్నా భయ్యా దివ్యేన్దు, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట్ సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కూడా నిర్మాణంలో భాగం పంచుకుం టున్నాయి. 2026 మార్చి27న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

# హిట్ 3 సినిమాకి నష్టాలు..



నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన 'హిట్ 3' సినిమా నిర్మాతలు రూ.100 కోట్ల వసూళ్లు అంటూ ప్రకటించినా.. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... మొదటి నాలుగు రోజులు ఓపెనింగ్స్ బాగున్నా, ఎనిమిదో రోజుకు కలెక్షన్లు పడిపోయాయని, ఈ సినిమాతో తమకు రూ.50 లక్షల నష్టం వచ్చిందని చెప్పారు. భారీ బడ్జెట్లు, పాన్ ఇండియా హంగామా వల్ల థియేటర్ల పరిస్థితి దయనీయంగా మారిందని వ్యాఖ్యానించారు. స్టార్ హీరోల సినిమాలు రేర్‌గా రావడంతో థియేటర్లు నష్టాల బాట పట్టాయని చెప్పారు.

నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను డైరెక్షన్లో వచ్చిన 'హిట్ 3' మంచి టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద హిట్ అయిన సంగతి తెలిసిందే. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.100 కోట్ల కలెక్షన్లు సాధించినట్లు నిర్మాతలు ప్రకటించారు. దీంతో నాని ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్ పడినట్లయింది. నాని కూడా ఓ పక్క భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో సక్సెస్ మీట్ పెట్టడం వివాదాస్పదమైంది. పాకిస్థాన్ కారణంగా ఇండియాలో ఒక సినిమా ఈవెంట్ క్యాన్సిల్ అయిందన్న అపవాదు రాకూడదనే తాము సక్సెస్ మీట్ నిర్వహిస్తున్నామంటూ నాని చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల ఆగ్రహానికి కారణమైంది. ఏదిఏమైనా నాని ఖాతాలో మరో రూ.100 కోట్ల సినిమా చేరిందని ఆయన ఫ్యాన్స్ సంబరపడి పోయారు. అయితే నిజంగానే హిట్ 3 హిట్టు కొట్టిందా.. డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకి, థియేటర్ల నిర్వాహకులకు లాభాలు పంచిందా.. అంటే సమాధానం చెప్పడం కష్టంగా మారింది. సినీ రంగంతో ఎంతో అనుబంధమున్న ఈస్ట్ గోదావరి జిల్లా డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'హిట్ 3' సినిమా పరువు తీసేశారు. రూ.వందల కోట్ల కలెక్షన్లు అంటూ ఫేక్ ప్రచారాలు చేసుకునే నిర్మాతలకు ఆయన మాటలు చెంపపెట్టులా ఉన్నాయి. ' హిట్ 3కి నాలుగు రోజులు ఓపెనింగ్స్ బాగానే వచ్చాయి. అందువల్ల మాకు రెంట్ వర్కౌట్ అయింది. కరెక్ట్‌గా ఎనిమిదో రోజు పెద్దగా కలెక్షన్లు రాలేదు. కానీ డిస్ట్రి బ్యూటర్ రెంట్ కాల్యుకేట్ చేయమంటాడు. ఆ సినిమా వల్ల మా ఒక్కరికే రూ.50లక్షల నష్టం వచ్చింది. ఇండస్ట్రీలో ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగోలేదు. 100 సినిమాలు రిలీజ్ అయితే అందులో పది సినిమాలు కూడా హిట్ కావడం లేదు. పెద్ద హీరోలేమో రెండు మూడేళ్లకు ఓ సినిమా చేస్తున్నారు. గతంలో సూపర్‌స్టార్ కృష్ణ లాంటి వాళ్లు నెలకి రెండు సినిమాలు రిలీజ్ చేసేవారు. అప్పుడు థియేటర్ల నిర్వాహకులు పండగ చేసుకునేవారు. ఇప్పుడేమే పెద్ద హీరోల సినిమాలు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. కాకినాడ లాంటి అర్బన్ సెంటర్లలో ఒక థియేటర్ రన్ చేయాలంటే కరెంట్, సిబ్బంది జీతాలు, ఇతర ఖర్చులన్నీ కలుపుకుని రూ.5లక్షల వరకు అవుతుంది. పెద్ద హీరోల సినిమా నెలకి ఒక్కటి కూడా రావడం లేదు.

# లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్‌తో...





రచయితగా ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలకు పనిచేసి మాటల మాంత్రికుడిగా ప్రసిద్ధి చెందాడు త్రివిక్రమ్ శ్రీనివాస్. డైరెక్టర్‌గానూ ఎన్నో విజయవంతమైన సినిమాలు తీసి స్టార్ డైరెక్టర్ హోదా తెచ్చుకున్నాడు. మహేశ్‌బాబుతో తీసిన 'గుంటూరుకారం' సినిమా గతేడాది సంక్రాంతికి రిలీజై ఘనవిజయం సాధించింది. అయినప్పటికీ ఆయన ఏడాది కాలంగా మరో సినిమాను లైన్లో పెట్టలేకపోయారు. 'పుష్ప 2' తర్వాత అల్లు అర్జున్‌తో చేయాల్సి ఉండగా... అట్లీ ప్రాజెక్టు కారణంగా వీరిద్దరి సినిమా అటకెక్కింది. ఆ తర్వాత ధనుష్‌కి కథ వినిపించారని, ఆయన ఓకే చెప్పడంతో ఇద్దరి కాంబినేషన్లో ప్రాజెక్ట్ మొదలుకానుందని వార్తలొచ్చినా దానిపై ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో అసలు గురూజీ దారెటో తెలియక ఆయన అభిమానులు తికమకపడుతున్నారు. ఇంత పెద్ద డైరెక్టర్‌తో సినిమా చేయడానికి తెలుగులో హీరోలే కరువయ్యారా? అని చాలామంది సెటైర్లు వేస్తున్నారు. అయితే తనను అవాయిడ్ చేస్తోన్న హీరోలపై ప్రతీకారం తీర్చుకునేందుకు త్రివిక్రమ్ సమంతతో లేడీ ఓరియెంటెడ్ మూవీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అఆ.. చిత్రాల్లో సామ్ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే .ఈ మూడూ బ్లాక్‌బస్టర్సే. 2016లో వచ్చిన 'అఆ' తర్వాత సమంత ఆయన డైరెక్షన్లో నటించలేదు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,